


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

విలేకరులు కావలెను
RNI-APTEL/2023/88162
(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు "తెలంగాణ"&"ఆంధ్రప్రదేశ్" రాష్ట్రంలోని జిల్లా ఇన్చార్జిలు, జిల్లా బ్యూరోలు, రెండు రాష్ట్రాల్లో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గం ఇన్చార్జిలు, మండల వారీగా రిపోర్టర్స్ కావలెను.
ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి
ఫోన్ నంబర్:9849499960
9059696959

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 293 | ఆదివారం 19 -10 -2025 | పేజీలు : 12 | వెల-3



# ఉద్యోగులకు దీపావళి ధమాకా..

వివరాలు 2లో

నవంబరు నుంచి సొమ్ము జమ
'ఆర్టీసీ' ప్రమోషన్లకు పరిష్కారం
రిటైరయ్యేలోగా ఎప్పుడైనా వాడుకునేలా చైల్డ్‌కేర్ లీవ్
పోలీసులకు నవంబరు, జనవరిలో ఈఎల్స్ సొమ్ము
ఉద్యోగ సంఘ భవనాలకు ఆస్తి పన్ను బకాయిలు మాఫీ
60 రోజుల్లో ఈహెచ్ఎస్ సేవలు మెరుగుపరుస్తాం
ఓపీఎస్ వర్తింపుపై ఉపసంఘం



# అలసత్వం.. ఇంకానా!?

ప్రభుత్వం వచ్చి రెండేళ్లైనా కొందరి పనితీరులో మార్పు లేదు.. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యం వద్దు.. సొంత నిర?యాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు
ఏ దశలోనూ ఫైళ్లు, పనులు ఆగిపోవడానికి వీల్లేదు.. కేంద్ర గ్రాంట్లపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి
ప్రతి వారం నివేదికలివ్వండి.. సీఎస్, ముఖ్య కార్యదర్శులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
కొంతమంది అధికారుల పనితీరు బాగాలేదంటూ అసంతృప్తి

ప్రభుత్వ పథకాలు, అభివ ృద్ధి పనులను అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ కార్యక్రమాల అమల్లో అధికారుల అలసత్వాన్ని సహించేది లేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా.. కొంతమంది అధికారుల పనితీరులో మార్పు లేదని అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అలసత్వాన్ని వీడాలని తేల్చి చెప్పారు. ఎవరికి వారు సొంత నిర?యాలు తీసుకుని ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని, అన్ని విభాగాల సమన్వయంతో ప్రజలకు మేలు జరిగే నిర?యాలు, కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సీఎంవో కార్యదర్శులు, సీఎస్ రామక ృషా?రావుతో శనివారం ఉదయం తన నివాసంలో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులు మరింత చురుగ్గా పని చేయాలని చెప్పారు. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సీఎసను ఆదేశించారు. ప్రభుత్వం తరపున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన ద ృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఎక్కడా కూడా ఫైళ్లు, పనులు ఆగిపోవడానికి వీల్లేదని హెచ్చరించారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలని అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు.



# 'టాస్క్' పూర్తిచేశాడు..!

బదిలీని వదిలించుకుని తిరిగి టాస్క్‌ఫోర్స్‌కు..
కమిషనరేట్‌లో వివాదాస్పదంగా ముగ్గురు కానిస్టేబుళ్ల వ్యవహారం
సిటీ టాస్క్‌ఫోర్స్ నుంచి బదిలీ చేసిన పోలీసు కమిషనర్
జి.కొండూరు పేకాట కేసులో ఆరోపణలతో చర్యలు
నాలుగు రోజుల క్రితం తిరిగి పోస్టింగ్ తెచ్చుకున్న ఓ కానిస్టేబుల్
మరో ఇద్దరు కూడా వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు
ఈ ముగ్గురికి సహకరిస్తున్న అధికారులపై ఆరా

2లో



# ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

పక్కా ప్రణాళికలతో జల్ జీవన్ మిషన్ పనులు..
ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి మొట్టమొదటిసారిగా శిక్షణ
డిప్యూటీ సీఎం పవన్ చొరవతో గడువు పొడిగించిన కేంద్రం

2లో

# బంద్ సక్సెస్



- డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- ఉదయం 6 గంటల నుంచే ధర్నాలు, రాస్తారోకోలు
- స్వచ్ఛందంగా బంద్ పాటించిన విద్య, వ్యాపార సంస్థలు
- నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన ఉద్యోగులు

వివరాలు 2లో

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది: నారా లోకేశ్

ఏడు రోజుల పర్యటన నిమిత్తం ఆస్ట్రేలియా బయల్దేరిన నారా లోకేశ్
ఏపీ యువతకు అవకాశాలు కల్పించడమే ప్రధాన అజెండా
యూనివర్సిటీల అధిపతులు, ప్రముఖ కంపెనీల సీఈఓలతో సమావేశం
సీఫుడ్ ఎగుమతిదారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చలు
ఆస్ట్రేలియాలోని తెలుగు కమ్యూనిటీతో భేటీ కానున్న లోకేశ్
పెట్టుబడులే రాష్ట్రానికి ఇచ్చే దీపావళి కానుక అని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు స ృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన

## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. త్వరలోనే పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సానుకూల నిర?యాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ పంచాయత్ సెక్రటరీస్ ఫెడరేషన్ ప్రతినిధులు శనివారం ప్రజాభవన్‌లో



## అందరికీ ఉపాధి కల్పించడమే ధ్యేయం




## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా
ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందన్న అమిత్ షా
కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో తెలియదని ఎద్దేవా

2లో



# ఉద్యోగులకు దీపావళి ధమాకా..

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఉద్యోగులకు ఒక విడత డీఏ (కరువు భత్యం) విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నవంబరు నుంచి ఉద్యోగుల ఖాతాల్లో డీఏ సొమ్ము జమ అవుతుందని తెలిపారు. దీనికిగాను నెలవారీగా రూ.160 కోట్లు వెచ్చించనున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం మంత్రివర్గ ఉప సంఘ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఆ తర్వాత రాత్రి స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వారితో భేటీ అయ్యారు. ఒక విడత డీఏతో సహా అనేక నిర?యాలను స్వయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు రాగానే పీఆర్సీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోలీసులకు ఒక విడత ఈఎల్స్(ఆర్జిత సెలవులు) ఇస్తామని, దీన్ని రెండుసార్లుగా నవంబరులో రూ.105 కోట్లు, జనవరిలో రూ.105 కోట్లు చెల్లిస్తామని సీఎం చెప్పారు. ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్న హెల్త్‌కార్డు సేవలను 60 రోజుల్లో వారి అవసరాలకు తగినట్టుగా మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే, 180 రోజుల చిన్నారుల సంక్షరణ సెలవుల(చైల్డ్‌కేర్ లీవు)ను వారు రిటైర్ అయ్యేలోగా ఎప్పుడైనా వాడుకోవచ్చని వెల్లడించారు. ఉద్యోగ సంఘాల కార్యాలయాలకు ఒకప్పుడు ఆస్తిపన్నుకి మినహాయింపు ఇచ్చామని, తర్వాత మునిసిపాలిటీల్లో ఆస్తి పన్ను కట్టాలంటూ వారికి జరిమానాల మీద జరిమానాలు వేశారని చెప్పారు. ఇప్పుడు వాటన్నింటినీ రద్దు చేస్తున్నామని, ఇకపై ఆస్తిపన్ను కట్టాల్సిన అవసరం లేకుండా నిర?యం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫ్యూన్, వాచ్‌మెన్, అటెండర్, జూనియర్ అసిస్టెంట్, ప్లంబర్ విధులు నిర్వహించే ఉద్యోగాల పేర్లు గౌరవప్రదంగా మార్చుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2004కి ముందు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా భర్తీ అయి, ఉద్యోగాల్లోకి వచ్చిన వారికి ఓపీఎస్ వర్తించేలా సుప్రీంకోర్టు వెలువరించిన నిర?యం అమలుచేసేందుకు మంత్రి వర్గ ఉపసంఘం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగుల ఇతర సమస్యలపై కూడా ఈ కమిటీ ఎప్పటికప్పుడు చర్చించి సరైన నిర?యాలు తీసుకుంటుందని వెల్లడించారు. కాగా, పోలీసులకు 4 విడతల సరెండర్ లీవుల సొమ్ము చెల్లించాలి. ఒక్కొక్క విడతకు దాదాపు రూ.210 కోట్ల చొప్పున మొత్తం రూ.835 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి వివరించారు.

**ఇతర రాష్ట్రాల్లో తగ్గిస్తున్నారు!** దక్షిణాది రాష్ట్రాలన్నీ తమ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు తగ్గించుకుంటూ, వాటిని మూలధనంగా ఖర్చు చేస్తూ ఆదాయం స ంపాదిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. కానీ, రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉనాయన్నారు. ఈ విషయం ప్రతి ఉద్యోగికీ, ప్రజలకు అర్థం కావాలన్నారు. “దాపరికం లేదు. ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తున్నాం. ఎక్కడా ఎవరినీ కించపరచడం లేదు. 2024-25లో మనరాష్ట్రం సొంత ఆదాయంలో జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు 93 శాతానికి చేరా యి. 2025-26లో 93.5 శాతం ఉన్నాయి. 2024-2 5లో రూ.51,462 కోట్లు, 2025-26లో రూ.51,202 కోట్లు మానవ వనరుల(హెచ్‌ఆర్)కు ఖర్చు పెడుతున్నాం. కానీ, 2020-21లో తమిళనాడు 63 శాతం ఉన్న హెచ్‌ఆర్ ఖర్చును ఇప్పుడు 42 శాతానికి, కేరళ 106 శాతం నుంచి 68 శాతానికి, కరా?టక 49 శాతం నుంచి 38 శాతానికి, తెలంగాణ 58 శాతం నుంచి 38 శాతానికి తగ్గించుకున్నాయి. ఏపీలో మాత్రం పరిస్థితులు రివర్స్‌లో ఉన్నాయి. జీఎసడబ్ల్యూఎస్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు. ఆప్కాస్, ఆర్టీసీ అన్ని కలిపి రూ. 10,0 00 కోట్ల అదనపు ఖర్చు వచ్చి చేరింది. ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగలేదు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు వైసీపీ హయాంలో డబ్బులివ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రూ.9,371 కోట్లు ఖర్చు చేసి వాటిని పునరుద్ధరించాం. జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రం రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెడితే రాష్ట్రంలో కేవలం రూ.2,000 కోట్లు కూడా జరగలేదు.” అని సీఎం అన్నారు.

**తప్పులు సరిచేస్తున్నాం..** 16 నెలలుగా రూ.15,920 కోట్ల పెండింగ్ సొమ్మును చెల్లించామని సీఎం చంద్రబాబు చెప్పారు. పాత బిల్లులన్నీ రూ.23,556 కోట్లు సిస్టమ్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. పునరుద్ధరించిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.9,371 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలిపారు. ఆర్థిక సంఘం గ్రాంట్లు రూ.2,793 కోట్లు చెల్లించామన్నారు. “సంక్షేమ కార్యక్రమాలు ‘సూపర్-6’ అమలు చేశాం. ఉద్యోగుల బాధ్యత కూడా మాదే. మనసుంది కానీ మార్గం లేదు. ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. కారణాలు ఏవైనా కావచ్చు దక్షిణాదిలో వెనుకబడిపోతున్నాం. ఆదాయం పెరగాలి. అభివ ృద్ధి కూడా ముందుకెళ్లాలి. ఒకప్పుడు రోడ్లన్నీ గుంతలే. అవి వేరే రాష్ట్రాల్లో ప్రకంపనలు స ృష్టిస్తున్నాయి. కానీ, ఆ సమస్యను మనం అధిగమించాం. ఇది ప్రారంభం మాత్రమే.” అని చంద్రబాబు తెలిపారు.

## ఈ ఏడాది కూడా ప్రయాణంలోనే దీపావళిని జరుపుకోవాల్సి వస్తోంది: నారా లోకేశ్

కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. “ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివ ృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. ‘స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్’ కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివ ృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం. అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి. ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ” అని లోకేశ్ వివరించారు.

# అందరికీ ఉపాధి కల్పించడమే ధ్యేయం

చదువుకున్న వారందరికీ స్థానికంగా ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పని చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. అల్లాడ ఎల్.కె.రోడ్డు నుంచి పారశెల్లి మీదుగా రెల్లివలస వరకు రూ.3.20 కోట్ల ఉపాధి నిధులతో నిర్మించిన బీటీరోడ్డును శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంజనీరింగ్ చేసిన వారికి ఉపాధి కల్పించడానికి పలాసలో ఎయిర్‌పోర్ట్, మూలపేటలో పోర్టు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన వారికి స్థానికంగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. గూగుల్ కంపెనీ విశాఖలో రూ.1.35 వేల కోట్లు పెట్టుబడులు పెట్టడానికి రావడం ఉత్తరాంధ్ర ప్రజల అద ృష్టమన్నారు. అభివ ృద్ధి పనులు చూసి ఓర్వలేని వైసీపీ రెడ్ బుక్ కథలు చెబుతోందని అన్నారు. వాటిని ప్రజలు నమ్మవద్దని కోరారు. అల్లాడ శ్రీవేంకటేశ్వరాలయం వద్ద కల్యాణ మండపం నిర్మాణానికి నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, టీడీపీ నియోజకవర్గం సమన్వయకర్త బగ్గు అర్చన, శ్రీకాకుళం ఆర్డీవో కె.సాయిప్రత్యూష, తహసీల్దారు జె.రామారావు, ఇన్‌చార్జి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, టీడీపి నాయకులు దాసునాయుడు, కింజరాపు సత్యం, వెలమల రాజేంద్రనాయుడు, బగ్గు గోవిందరావు, సనపల రమణ, జెడ్పిటీసీ ప్రతినిధి మెండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**పార్కు ప్రారంభం..** నరసన్నపేట మండలం పారసెల్లి గ్రామంలో సీసీ రోడ్డు, చిల్డ్రన్ పార్కును కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. అభివ ృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు.

**కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివ ృద్ధి** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివ ృద్ధి సాధ్యమని కేంద్రమంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సవర మాళువ నుంచి మాళువ వరకు నిర్మించిన సిమెంటు రోడ్డును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని సంక్షేమంతో పాటు అభివ ృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మోదీ సహాయ సహకారాలు అందిస్తుండడంతో రాష్ట్రం అభివ ృద్ధిలో పరుగులు తీస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తహసీల్దారు విజయలక్ష్మి, ఎంపీడీవో మోహన్‌కుమార్, నియోజవవర్గ ఇన్‌చార్జి బగ్గు అర్చన, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, టీడీపి రాష్ట్ర బీసీ సెల్ ప్రతినిధి ధర్మాన తేజకుమార్, సారవకోట సొసైటీ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**ఇరువర్గాల ఘర్షణ** సిమ్మెంటు రోడ్డు ప్రారంభానికి మాళు వ వెళ్లిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు... ఎంపిపి చిన్నాల కూర్మినాయుడు వర్గం ఆహ్వానం మేరకు సర్పంచ్ నక్క రాజు ఇంటికి వెళ్లారు. దీంతో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రతినిధి వర్గం అభ్యంతరం తెలిపారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. దీంతో కేంద్ర మంత్రి జోక్యం చేసుకొని...వివాదం సద్దుమణిగేలా చేశారు.

## ప్రశాంత్ కిశోర్ పార్టీ గురించి ఎన్నికల తర్వాత మాట్లాడుకుందాం: అమిత్ షా

ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడుకుందామని కేంద్ర మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ, బీహార్‌లో ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుందని, వారి కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో, ఎవరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు.మోదీ ప్రధానమంత్రి అయినప్పటి నుంచి బీహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కిడ్నాప్‌లు, కుల ఘర్షణలకు తెరపడిందని అమిత్ షా అన్నారు. గత పాలనలో బీహార్‌లో ఏమాత్రం అభివ ృద్ధి జరగలేదని, గత ఇరవై ఏళ్ల కాలంలో దానిని పూడ్చామని తెలిపారు. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతామని ఆయన అన్నారు. కొత్త ముసుగు ధరించి ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్న వారిని ఓటర్లు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బీహార్‌లో పరిశ్రమలకు సరిపడే భూములు లేకపోవచ్చని, కానీ నాణ్యమైన శ్రామిక శక్తి ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ఏఐ హబ్‌గా మార్చాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## బీజేపీ, కాంగ్రెస్‌ల తీరు.. హంతకులే నివాళులర్పించినట్లుంది

దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్.. బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ.. బంద్‌కు మద్దతు తెలపడం చూస్తుంటే హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లుందని తెలంగాణ జాగ ృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు రాజీనామ చేసి రాజకీయ సంక్షోభం స ృష్టిస్తేనే బీసీల రిజర్వేషన్ల పెంపు సాధ్యమవుతుందన్నారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్‌కు మద్దతు ప్రకటించిన కవిత.. జాగ ృతి, యూపీఎఫ్ నాయకులతో కలిసి ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిజంగా బీసీ రిజర్వేషన్ల పై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు మోదీ కాళ్లు పట్టుకునైనా రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తదని, ఈ విషయంలో బీజేపీ ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే, వారి ఇళ్లను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం చేపడతామని కవిత అన్నారు. కాగా, కేసీఆర్ మరో రాజకీయ వారసత్వం రాష్ట్ర రాజకీయాల్లోకి రంగప్రవేశం చేసింది. తాజాగా బీసీ బంద్‌లో కవితతో పాటు ఆమె పెద్ద కుమారుడు ఆదిత్య(21) పాల్గొన్నారు. ప్లకార్డు చేతపట్టి నినాదాలు చేశారు. ఇటీవలే అమెరికాలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఆదిత్యకు రాజకీయాలంటే తల్లికిమాదిరిగానే ఆసక్తి. బీసీల కోసం తనతల్లి చేస్తున్న ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ మద్దతివ్వాల్సిన అవసరముందని ఆయన అన్నారు.




## పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తాం

మంత్రి సీతక్కను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా.. గతంలో తమకు రూ.104 కోట్ల బిల్లులు విడుదల చేయించడం, డిప్యూటేషన్‌లకు అనుమతి ఇవ్వడం వంటి నిర?యాలు తీసుకున్నందుకు మంత్రికి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ. శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి ఎం. శశిధర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

రాష్ట్రవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముం దుకెళ్తోంది. ఈ పనుల వేగవంతానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సిబ్బంది సామర్థ్యాల పెంపు, నీటి నాణ్యత, శుద్ధి, సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా క్షేత్రస్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్రస్థాయిలోని ఉన్నత ఇంజనీర్ వరకు శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బతీస్తే...పవన్‌కల్యాణ్ క ృషి, ప్రణాళిక జల్‌జీవన్ మిషన్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా...సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభ్యర్థనలతో కేంద్రం జల్‌జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువును నాలుగేళ్లపాటు పొడిగించింది. ఈ ఏడాది ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో పనులు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. దీంతో రానున్న 30 ఏళ్ల కాలానికి, 1.21 కోట్ల మందికి రక్షిత తాగునీరు ఇవ్వాలన్న సంకల్పం నెరవేర నుంది.

**ప్రకాశం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు..** ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద జూలై 4వ తేదీ రూ. 1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టుతో తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించలేదు. అలాగే, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోనూ తాగునీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టును పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మొట్టమొదటసారిగా సిబ్బందికి నీటి భద్రత, నాణ్యత పెంపు, సుస్థిర నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1400 మందికి శిక్షణ పూర్తి చేశా రు. గ్రామస్థాయి సిబ్బందికి నవంబరు, డిసెంబరుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకు సాంకేతిక వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. రోజుకు ప్రతివ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలన్న ప్రధాని సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జల్‌జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.

# ‘టాస్క్’ పూర్తిచేశాడు..!

పోలీసు కమిషనరేట్‌కు టాస్క్‌ఫోర్స్ విభాగం గుండెకాయ వంటిది. మొత్తం విభాగాలన్నింటిలో దీనికి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. సర్వీసు ట్రాక్ రికార్డు బాగున్న వారికే ఇందులో స్థానం కల్పిస్తారు. ఈ విభాగం పర్యవేక్షణ విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లా మొత్తం ఉంటుంది. పోలీసు కమిషనర్ ఆధీనంలో ఉంటుంది. నగరంలో కీలకమైన కేసుల దర్యాప్తు బాధ్యతలను ఈ విభాగానికే అధికారులు అప్పగిస్తారు.

**ఆ ముగ్గురు బదిలీ** కొద్దినెలల క్రితం జి.కొండూరులో జరిగిన పేకాట శిబిరంపై దాడిచేసి పట్టుకోవడానికి ఒక బ ృందం అక్కడికి వెళ్లింది. ఆ సమయంలో ఈ బ ృందం వ్యవహరించిన తీరుపై భారీగా ఆరోపణలు వచ్చాయి. పేకాట శిబిరం నిర్వహణకు సంబంధించి అసలు సూత్రధారిని తప్పించారన్నది ప్రధాన ఆరోపణ. పేకాటరాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న మొత్తానికి, జి.కొండూరు పోలీసులకు అప్పగించిన మొత్తానికి మధ్య వ్యత్యాసం కూడా కనిపించింది. ఈ వ్యవహారాన్ని మొత్తం ముగ్గురు కానిస్టేబుళ్లు చక్కబెట్టారు. పేకాట విషయం, అక్కడ జరిగిన తతంగం మొత్తం బయటకు రావడంతో ఈ ముగ్గురు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నారు. నాడు టాస్క్‌ఫోర్స్‌కు ఏడీసీపీగా పనిచేసిన అరిటాకుల శ్రీనివాసరావును వెంటబెట్టుకుని పోలీసు కమిషనర్ కార్యాలయానికి వెళ్లారు. తాము ఏ తప్పూ చేయకుండా బురద జల్లుతున్నారని అతి వినయాన్ని ప్రదర్శించారు. అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోని పోలీసు కమిషనర్ తర్వాత విచారణ చేయించారు. ఈ ముగ్గురూ పేకాట శిబిరం వద్ద ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించారన్న వాస్తవాలు తెలిశాయి. దీంతో ఉన్నట్టుండి టాస్క్‌ఫోర్స్ నుంచి ఈ ముగ్గురిని తలో విభాగానికి బదిలీ చేశారు. ఒక కానిస్టేబుల్‌ను మహిళా పోలీస్‌స్టేషన్‌కు, మరో కానిస్టేబుల్‌ను ట్రాఫిక్‌కు, ఇంకో కానిస్టేబుల్‌ను సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీని నిలుపుదల చేసుకోవడానికి త్రిమూర్తులు అనేక ప్రయత్నాలు చేశారు. అయినా చివరికి బదిలీ వేటు తప్పలేదు.

**ఒకరి తర్వాత ఒకరు** టాస్క్‌ఫోర్స్ పేరును ఉపయోగించుకుంటే ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకున్న ఈ త్రిమూర్తులుకు దానిపై ప్రేమను ఏమాత్రం తగ్గించుకోలేదు. ఇక్కడి నుంచి మహిళా పీఎస్‌కు బదిలీ అయిన కానిస్టేబుల్ తిరిగి సీటీఎఫ్‌లో పోస్టింగ్ దక్కించుకున్నాడు. నాలుగు రోజుల క్రితమే మహిళా పీఎస్ నుంచి ఇక్కడికి వచ్చి రిపోర్టు చేశారు. ఒక అధికారి సహకారంతో ఆయన టాస్క్‌ఫోర్స్‌లో అడుగుపెట్టినట్టు తెలుస్తోంది. త్రిమూర్తుల్లో ఒకరికి మార్గంసుగమం కావడంతో మిగిలిన ఇద్దరూ అదే బాటలో వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ట్రాఫిక్‌లో ఉన్న కానిస్టేబుల్ సీటీఎఫ్‌కు రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని తనకు అనుకూలంగా ఉన్నవారితో మంతనాలు చేస్తున్నాడు. ఇతనికీ లైన్‌క్లియర్ అయిపోతే విజిలెన్స్‌లో ఉన్న కానిస్టేబుల్ కూడా ఇక్కడికి రావడానికి అడుగులు వేయాలని చూస్తున్నాడు. పోలీసు కమిషనర్‌కు కొంతమంది అధికారులు అసలు విషయం చెప్పకుండా ఆయన బిజీగా ఉన్న సమయాల్లో బదిలీ ఉత్తర్వులపై సంతకాలు చేయించుకుంటున్నారన్న ప్రచారం కమిషనరేట్‌లో జరుగుతోంది.

# అలసత్వం.. ఇంకానా!?

ఏయే పథకాల్లో రాష్ట్ర వాటాను చెల్లిస్తే.. కేంద్రం నుంచి నిధులు వస్తాయో.. వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఇకపై సీఎసతోపాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలని, తానే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.

# బంద్ సక్సెస్

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బంద్ శనివారం జిల్లాలో విజయవంతమైంది. బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్, వామపక్షాలు, టీజేఏసీ, తెలంగాణ జాగ ృతి, రాజ్యాధికారపార్టీ, ఎమ్మార్పీస్‌తోపాటు కుల, ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. పోలీసులు జిల్లావ్యాప్తంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటలకే వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకుని ఆందోళనలను చేపట్టారు. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రైవేట్ విద్యాసంస్థలకు యాజమాన్యాలు ముందే సెలవులు ప్రకటించి పాఠశాలలు, కళాశాలలను మూసివేశారు. ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఆర్టీసీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలను ధరించి బీసీ బంద్‌కు సంఘీభావం ప్రకటించారు. బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆర్టీసీ బస్సులను నడిపించడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు నల్లబ్యాడ్జీలను ధరించి బంద్‌కు సహకరించారు. బంద్‌ను విజయవంతం చేసేందుకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు బైక్ ర్యాలీలు నిర్వహించి దుకాణాలు, వ్యాపార సంస్థలను బంద్ చేయించారు. కరీంనగర్ జిల్లాకేంద్రంలో బీఆర్‌ఎస్ నేతలు, శ్రేణులు బంద్‌లో కనిపించక పోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సుడా, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, ఆలోర్స్ నరేందర్‌రెడ్డి, వైద్యుల అంజన్‌కుమార్, పులి అంజనేయులు, బోనాల శ్రీనివాస్ పలువురు కార్పొరేటర్లు, నాయకులు బంద్‌లోపాల్గొన్నారు. బస్టాండ్, టవర్‌సర్కిల్, తెలంగాణచౌక్‌లో బంద్‌ను పర్యవేక్షించారు. 42శాతం బీసీ రిజర్వేషన్లకు బీజేపీ సానుకూలంగా ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లోని ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మోసం చేసిందని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు విమర్శించారు. సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీ శ్రేణులతో కలిసి బస్టాండ్ ఎదుట ఆందోళన చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించకుండా బీసీపట్ల మొసలికన్నీరు కార్చుతుందని విమర్శించారు. ఏఐఎఫ్‌బీ నాయకులు అంబటి జోజిరెడ్డి, ఆల్‌ఇండియా యూత్‌లీగ్ బాధ్యులు బండారి శేఖర్, తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ఆధ్వర్యంలో పలువురు ఆ కుల సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు.

# చేనేత, హస్తకళా రంగానికి పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి.




**ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులు వినియోగించి చేనేత రంగాన్ని కాపాడుకోవాలి.**

**చేనేత రంగం అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 18, నంది పత్రిక** అంతరించి పోతున్న హస్త కళలకు, చేనేత ఉత్పత్తుల పునర్జీవానికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ చేస్తున్న క ృషి అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేర్కొన్నారు శనివారం భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశమందిరం నందు చేనేత, జౌళి శాఖ, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో చేనేత నేతదారులకు చేనేత నైపుణ్య కార్మికుల సన్మాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చేనేత రంగంలో వేలాది చేనేత కార్మికులు చేనేత వస్త్రాల తయారీలో జీవనోపాధి కొనసాగిస్తున్నారన్నారు. జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికులు వివిధ కళాత్మక దుస్తులను తయారు చేయడం జరుగుతుందన్నారు. చేనేత శారీరక శ్రమతో కూడుకున్న పని అని ఉదయం 6:00 నుండి రాత్రి 10.00 గంటల వరకు కుటుంబ సభ్యులు అందరు నేతపనిలో ఉంటారన్నారు. దుస్తుల తయారీలో యాంత్రీకరణ ప్రవేశించడంతో చేనేత రంగం బలహీనమైందన్నారు. ప్రపంచ దేశాలలో చేనేత ఒకప్పుడు ప్రముఖంగా ఉండేదని, ఇప్పుడు కొద్దిగా భారతదేశంలో తప్ప మిగతా దేశాలలో కనుమరుగైందన్నారు. భారతదేశంలో అత్యున్నతమైన నేతదారులను కనుమరుగు చేయడానికి విదేశాలు చాలా ప్రయత్నాలు, ఆటంకాలు కలిగించడం జరిగిందని, గిరాకిని, డిమాండ్ ను తగ్గించడానికి టెక్స్టైల్స్ ను ప్రోత్సహించడానికి చరిత్రలోకి వెళ్తే నేతదారుల వేళ్లను కూడా తొలగించడం జరిగిందని తెలియవస్తుందన్నారు. చేనేత రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది అన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు ప్రతినెల పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు చేనేత వస్త్రాలను వినియోగించడం ద్వారా చేనేత రంగాన్ని ఆదుకోవచ్చన్నారు. జిల్లాలోని చేనేత పురుష, మహిళ మగ్గందారులను రెండు, మూడు నెలలుగా క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఏపీ బ ృందం పరిశీలించడం జరిగిందన్నారు. చేనేత వస్త్రాలు, హస్తకళలు మరుగున పడకుండా ఉనికిని కాపాడేందుకు క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ చేస్తున్న క ృషి అభినందనీ యమని, ఇటువంటి సంస్థలకు సహాయ సహకారాలు అందించిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఎపి సంస్థ సెక్రటరీ ఎస్.రంజనా మాట్లాడుతూ అంతరించి పోతున్న హస్త కళలు, చేనేత పరిశ్రమను ముందుకు నడిపించ˘డానికి పది సంవత్సరాలకు మా సంస్థ ద్వారా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో ఎంతో నైపుణ్యం గల చేనేత కార్మికుల ఉన్నారని వారి చేనేత కళ నైపుణ్యాన్ని స్వయంగా చూడడం జరిగింది అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేనేత జౌళి శాఖ కమిషనర్ గా పనిచేసిన సమయంలో చేనేత రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు . ఆదరణ కోల్పోతున్న చేనేత రంగాన్ని, చేనేత కార్మికులను ఆదుకునేందుకు కౌన్సిల్ తరఫున అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మా సంస్థ ద్వారా ఎగ్జిబిషన్స్, గాంధీ జయంతి రోజున చేనేత వస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు, వసంతం పేరిట నవంబర్ 5, 6 తేదీల్లో చేనేత వస్త్ర ప్రదర్శనలు, పాఠశాలల్లో విద్యార్థులకు కొండపల్లి, ఏటికొప్పాక కళాకారులచే బొమ్మల తయారీ నేర్పించడం, చేనేతదారుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహణ, పాఠశాల, కళాశాల విద్యార్థులకు చేనేత వస్త్రాలు ఎలా తయారవుతాయి అనే విషయాన్ని స్వయంగా దారం వడకటం, వేయడం తదితర విషయాలపై అవగాహన కల్పించడం, తదితర సర్వీస్ లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరేగా సుదీరకాలంగా చేనేత రంగంలో తమ కళ నైపుణ్యంతో చేనేత ఉత్పత్తులు చేస్తున్న చింతపర్రు గ్రామానికి చెందిన వీర గణపతి, వాసా భ్రమరాంబ, కె.వీర నరసన్న లకు 25 వేల రూపాయల నగదు బహుమతులను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందించి వారిని ఘనంగా సత్కరించారు. అదేవిధంగా చింతపర్రు, బగ్గేశ్వరం, రాయకుదురు, పాలకొల్లు, రామచంద్రపురం, దగ్గులూరు, భీమవరం, ఆచంట వేమవరం గ్రామాలకు చెందిన చేనేత కార్మికులను చేనేత కండువాతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి ఎ.అప్పారావు, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, క్రాఫ్ట్ కౌన్సిల్ వైస్ చైర్మన్ బి.సుజాత, కౌన్సిల్ సభ్యులు పి.సునీత, డి.అవంతి, ఎస్.ప్రమీల రాణి, పి.సౌభాగ్య, సిహెచ్ లీల, వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## హమాలీలకు దుస్తులు పంపిణి చేసిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె అక్టోబరు 18నందిపత్రిక** తన తండ్రి కీ.శే బిసి గురెడ్డి జ్ఞాపకార్థం శనివారం బిసి రాజారెడ్డి బనగానపల్లె పట్టణానికి చెందిన హమాలీలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందరేగా బిసి గురెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి బిసి గురెడ్డి 1993లో మరణించడం జరిగిందని అప్పటి నుండి ఆయన పేరు మీద ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేయాలనే సంకల్పం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగానే 1994 నుంచి ప్రతి సంవత్సరం పేదలకు, విద్యార్థులకు తదితరులకు దుస్తులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈఏడాది 70 మంది హమాలీలకు 67 వేల రూపాయలు విలువచేసే దుస్తులను పంపిణీ చేశామన్నారు. 1994 నుంచి నేటివరకు 31 ఏళ్లుగా దుస్తుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. 1986 నుంచి హమాలీలతో నాకు మంచి అనుబంధం ఉందని, వారి కష్టం విలువ తనకు తెలుసన్నారు. అప్పట్లో తనకు సంబంధించిన రాజా అండ్ కో అనే సంస్థలో ఎంతోమంది హమాలీలు పనిచేసేవారని గుర్తు చేసుకున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా హమాలీలు శ్రమిస్తూ ఉంటారని, వారి శ్రమను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రుల పేరు మీద సేవా కార్యక్రమాలు చేయడం తనకు ఎంతో సంత ృప్తిని ఇస్తుందన్నారు. జీవితమనే సాగరంలో ఎన్నో తప్పులు, ఒప్పులు చేస్తుంటామని , పిల్లలు ఎన్ని తప్పులు చేసినా వెనుకేసుక రావడం తల్లిదండ్రుల ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రజలందరి సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమానికి హాజరైన డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ... కీర్తిశేషులు బిసి గురెడ్డి క్రమశిక్షణకు, నిక్కచ్చితనానికి మారుపేరు అన్నారు. ఆయనతో తనకు ఎంతో స్నేహ సంబంధాలు ఉండేవని, ఆయన ఎప్పుడూ పేద ప్రజలకు ఏదో సహాయం చేయాలని తపిస్తుండేవారన్నారు . బిసి గురెడ్డి కలలను, ఆశయాలను ఆయన కుమారుడు బిసి రాజారెడ్డి నెరవేరుస్తుండడం అభినందనీయం అన్నారు. . భవిష్యత్తులో నిరుపేదల కోసం బిసి రాజారెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ విజయకుమార్ అభిలశించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఐఎన్ పక్కీరారెడ్డి మాట్లాడుతూ బిసి గురెడ్డి అన్నతో తనకు తల్లిదండ్రుల పేరుమీద బిసి రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని , పేదల కోసం మంచి కార్యక్రమాలు చేయాలని నిత్యం ఆలోచిస్తూ ఉంటారన్నారు.

## స్వచ్ఛమైన గాలితోనే ఆరోగ్యమైన జీవితం.

**స్వచ్ఛ ఆంద్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.**



**బేతంచెర్ల అక్టోబర్ 18 ( నందిపత్రిక ).** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వఛ ఆంధ్ర స్వర? ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ డి.హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర? ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి, కొత్త బసస్టాండ్ ఎదురుగా ఉన్న పశు వైద్య శాల కార్యాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం కొత్త బస్టాండ్ ముందు మానవహారంగా ఏర్పడి, స్వఛ గాలి వలన మనకు కలిగే ఉపయోగాలను బేతంచెర్ల మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ డెవలప్ మెంట్ అధికారి ఎం.ఫజుల్ రహిమాన్, డిప్యూటి తహసీల్దార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యపిహెచ్సి డాక్టర్లు మరియు సిబ్బంది, బ్యాంక్ అధికారులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు,శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు మరియు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## గూగుల్ రాకతో విశాఖలో టెక్ విప్లవం.

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 18. (నంది పత్రిక ):**ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం నవ్యాంధ్రప్రదేశ్ కు శుభపరిణామమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన ద్వారా తెలుపుతూ ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివ ృద్ధి చేశారో నేడు విశాఖపట్నంకు గూగుల్ ను తీసుకువచ్చి నవ్యంద్రాప్రదేశ్ ముఖచిత్రాని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్చనున్నారు.రాష్ట్రాభివ ృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక ద ృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ,ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు స ృష్టించి, అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న క ృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు.విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ,దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్ధవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని,గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందిని,ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని,గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయని, యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివ ృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ తీసుకువస్తున్నారని,అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివ ృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని,హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివ ృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివ ృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని,రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, ఇది రాష్ట్రాభివ ృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

## బాల అకాడమీ పాఠశాల లో ఊదారంగు ఆక్టివిటీ




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 18. (నంది పత్రిక ):**బాల అకాడమీ పాఠశాలలో శనివారం రంగులు - ప్రత్యేకతలు కార్యక్రమంలో భాగంగా వంగపండు రంగు ఆక్టివిటీ చిన్నారులు మరియు ఉపాధ్యాయ బ ృందం ఎంతో ఆహ్లాదకరంగా జరుపుకున్నారు. ఈ సందరేగా చిన్నారులు వంగపండు దుస్తులు ధరించి, వంగపండు రంగు ఆట వస్తువులు తీసుకొని వచ్చారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరెస్పా%శీ%డెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత మాట్లాడుతూ ఇంద్రధనస్సు లోపలి అంచున ఉన్న ఏడవ రంగు వైలెట్ అనగా వంగపండు రంగు. ఈ రంగు ని ఊదారంగు అనికూడా పిలుస్తారు. వైలెట్ అనే మొక్క యొక్క పుష్పం నుండి ఈ పేరు వచ్చింది. ఈ వంగపండు రంగు మాయాజాలన్ని, సమ ృద్ధి మరియు సంపదను సూచిస్తుంది తెలివిని మరియు నియంత్రణ శక్తిని పెంచే రసాయనాలను ఉత్పత్తి చేసే శక్తి గలది అని వంగపండు రంగు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కరెస్పా%శీ%డెంట్ రవీంద్రనాథ్ మరియు ప్రిన్సిపల్ మాధవీ లత చిన్నారులు మరియు ఉపాధ్యాయుల బ ృందం పాల్గొన్నారు.




## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు సీఎం చంద్రబాబుకు అహ్వానం

**ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి**

**అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 18 నంది పత్రిక** కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ అరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.



## 26 న డ్రాగన్ బోటు ఎంపిక పోటీలు



**కర్నూలు నంది పత్రిక....** ఈ నెల 26 వ తేదీన గార్గేయపురం సిటీ ఫారెస్ట్ చెరువు వద్ద రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోటు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా ప్రదేశ్ డ్రాగన్ బోట్ సంఘం ప్రధాన కార్యదర్శి మంచికంటి అవినాష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక పోటీలు సీనియర్ స్త్రీ,పురుషుల విభాగం,అండర్ -23 బలబలికల విభాగం,పార విభాగంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.26 వ తేదీ ఉదయం ఏడు గంటలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎంపికైన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 27 వరకు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరగబోయే 12 వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రతినిత్యం వహిస్తారని తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.100 ప్రవేశ రుసుము తో నేరుగా హాజరు కావచ్చు అన్నారు.మరిన్ని వివరాలకు 8143084479 నంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.



## 26 న డ్రాగన్ బోటు ఎంపిక పోటీలు



**కర్నూలు నంది పత్రిక......** ఈ నెల 26 వ తేదీన గార్గేయపురం సిటీ ఫారెస్ట్ చెరువు వద్ద రాష్ట్ర స్థాయి డ్రాగన్ బోటు ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రా ప్రదేశ్ డ్రాగన్ బోట్ సంఘం ప్రధాన కార్యదర్శి మంచికంటి అవినాష్ శెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపిక పోటీలు సీనియర్ స్త్రీ,పురుషుల విభాగం,అండర్ -23 బలబలికల విభాగం,పార విభాగంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.26 వ తేదీ ఉదయం ఏడు గంటలకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 27 వరకు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరగబోయే 12 వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రతినిత్యం వహిస్తారని తెలిపారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు రూ.100 ప్రవేశ రుసుము తో నేరుగా హాజరు కావచ్చు అన్నారు.మరిన్ని వివరాలకు 8143084479 నంబర్ కు సంప్రదించవచ్చు అన్నారు.

## పాక్ దాడిలో ఆఫ్ఘన్ క్రికెటర్ల మ ృతి... బీసీసీఐ సంతాపం

ఆఫనిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడుల్లో ముగ్గురు యువ క్రికెటర్లు ప్రాణాలు కోల్పోవడం క్రీడా ప్రపంచంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కబీర్ అఘా, సిబెతుల్లా, హరూన్ అనే ఈ యువ క్రీడాకారుల మ ృతి పట్ల భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ), అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ దారుణ ఘటనపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో అక్టోబర్ 20 వ తేదీ ( సోమవారం) ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి...



**కర్నూలు నంది పత్రిక...**అక్టోబర్ 20వ తేదీన సోమవారం దీపావళి పండుగ ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.. దీపావళి పండుగ సందఠరేగా సోమవారం 20వ తారీకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం రద్దయిందని, ప్రజలు ఈ విషయం గమనించగలరని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలి





## ఆడ పిల్లలకి ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలి సమాజంలో ఆడపిల్ల, మగపిల్ల వాడు అనే వివక్ష ఉండకూడదు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక.....**– ఆడపిల్లలకు చదువుకునే హక్కు ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ ఇవ్వాలన్నారు..శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా మహిళా అభివ ృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాలికా విద్య ఏ విధంగా ఉంది అనే విషయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు.. అక్షరాస్యత రేటు కూడా 100% ఉండాల్సింది జిల్లాలో 56 శాతమే ఉందన్నారు.. అక్షరాస్యత రేటు 100 శాతం తీసుకొని వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ క ృషి చేయాలన్నారు.. ఆడపిల్ల పుట్టిన మగపిల్లాడు పుట్టిన ఇద్దరు సమానమేనని ఆడపిల్ల ఎప్పుడు భారం అనుకోకూడదని కలెక్టర్ పేర్కొన్నారు... కలెక్టర్ గా, శాసనసభ్యులుగా, జిల్లా అధికారులుగా ఎక్కువ శాతం ఆడపిల్లలే ఉన్నారన్నారు.. ఆడపిల్లలను బాగా చదివించడంతోపాటు పౌష్టికాహారం బాగా పెట్టాలని కలెక్టర్ తెలిపారు.. ఇళ్లల్లో కూడా ఆడపిల్ల, మగ పిల్లవాడు అనే వివక్ష ఎప్పుడు చూపించకూడదన్నారు.. తన చిన్ననాటి స్నేహితురాలు 1990 కాలంలో అమెరికాకి తన స్నేహితురాలని పంపించి చదివిపించారని ఇప్పుడు తన ఉన్నత స్థానంలో ఉందన్నారు... వారి తల్లితండ్రులు కూడా అంత దూరం ఎందుకు అని పంపించకుంటే తను ఇప్పుడు ఆ స్థానంలో ఉండేది కాదన్నారు.. అందుకే ఆడపిల్లలకు చదువుకునే హక్కు కచ్చితంగా ఇవ్వాలన్నారు.. తను ఈరోజు కలెక్టర్ గా ఉన్నాను అంటే దానికి కారణం తన తల్లిగారని చెప్పారు..చదువుకునే ఆడపిల్ల కుటుంబంలో ఉండడం వల్ల కుటుంబం బాగుపడడంతోపాటు సమాజం కూడా బాగుపడుతుందన్నారు..పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని జీవితంలో రాణించాలన్నారు...విద్యార్థి దశలో ఎక్కువ సమయం చదువు మీద కేటాయించాలన్నారు... సమయాన్ని ఎపుడు కూడా వ ృధా చేయకూడదన్నారు.... గడిచిన సమయం మరల తిరిగి రాదన్నారు... ప్రభుత్వం విద్యార్థుల కొరకు ఉచితంగా యూనిఫాం, షూస్, బ్యాగ్, ఇస్తున్నారన్నారు.. అదే విధంగా మంచి పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కూడా పెడుతున్నారన్నారు... తల్లితండ్రులకు పిల్లల చదువు భారం కాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది 15 వేల రూపాయలు అందించారన్నారు.. పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు గాను విద్యా లక్ష్మీ అనే కార్యక్రమం ద్వారా లక్ష రూపాయల వరకు పావలా వడ్డీతో ఇస్తున్నారన్నారు.. అమ్మాయిలు అన్ని రంగాలలో రాణించాలన్నారు... టెక్నాలజీ ని మంచి కొరకు, చదువు కొరకు వినియోగించుకోవాలని సూచించారు... విద్యార్థులు అందరూ వారు వారు అనుకుంటున్న రంగంలో స్థిరపడడానికి క ృషి చేయాలన్నారు... తల్లి తండ్రులు కూడా వారి పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.... అమ్మాయిల రక్షణ కొరకు స్త్రీ శక్తి అనే యాప్ కూడా తీసుకొని రావడం జరిగిందన్నారు...కార్యక్రమం అనంతరం నాటకం, డాన్స్ వేసిన చిన్నారులకు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే బహుమానాలు అందజేశారు..కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి విజయ, డీఎంహెచ్వో డా. శాంతి కళా, సిపిఓ భారతి, చైల్డ్ వెలేఠర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదాబేగం, సెక్సువలీ హరాస్మెంట్ కమిటీ చైర్ పర్సన్ మాధవి శ్యామల, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు ..






# గ్రామీణ నీటి సరఫరా పునరుద్ధరణ. సర్పంచ్ - ఈఓ



**సిరివెళ్ల(నంది పత్రిక)** శిరివెళ్ల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గ్రామీణ నీటి సరఫరా పైపులైన్ మరమ్మత్తులకు గురి కావడంతో శిరివెళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్కాకుల చంద్ర, మరియు ఈవో అశ్విని కుమార్ తక్షణమే స్పందించారు. కాలనీ ప్రజలకు నీటి కొరత నీటి ఎద్దడి తలెత్తకుండా వేగవంతంగా పనులు చేయాలని సర్పంచ్ మరియు ఈవో ఆదేశించారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ వాటర్ మ్యాన్ గోపాల్ ఆధ్వర్యంలో పలువురు వర్కర్ల ద్వారా మరమత్తులకు గురైన పైపులైను గుర్తించి వెలికి తీసి పునరుద్ధరణ చర్యలు చేపట్టారు. అనంతరం గ్రామీణ నీటి సరఫరా పూర్తి కావడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆంజనేయస్వామి విగ్రహాప్రతిష్టలో కాటసాని సోదరులు



**బనగానపల్లె అక్టోబరు 18 నందిపత్రిక** అవుకు మండలం నిచ్చెనమెట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష' కార్యక్రమం శనివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు కాటసాని సోదరులు వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, బనగానపల్లె వైసీపీ మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి, వైసీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డిలు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, నిచ్చెనమెట్ల గోపాలరెడ్డి, చెన్నప్ప,వెంకటేశ్వర్లు,వెంకట రాముడు కటికవానికుంట మోహన్ రెడ్డి, బెడదల రామచంద్రారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక...** .సంక్షేమ వసతి గ ృహాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సంక్షేమ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సంక్షేమ వసతి గ ృహాలలో విద్యార్థులకు ఉండవలసిన వసతుల పై జిల్లా కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...వసతి గ ృహాలలో విద్యార్థులకు పౌష్టికాహారము, సరైన గదులు, బాత్రూమ్స్, టాయిలెట్స్ తో పాటు మంచి వాతావరణం ఉండాలన్నారు. అవసరమైన అదనపు గదులు, టాయిలెట్ల నిర్మాణాలు లేదా మరమ్మత్తులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. వసతి గ ృహాలలో నిరంతరం కరెంటు సౌకర్యం , నీటి సదుపాయం ఉండాలన్నారు.. నీటి ట్యాంకులను 15 రోజులకు పరిశు భ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గ ృహాలకు సరఫరా చేసే నీటి నమూనాలను సేకరించి పరీక్షలు ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఇంజనీర్ ను ఆదేశించారు. వసతి గ ృహాలలో రాత్రులలో అవసరమైన వెలుతురు ఉండే విధంగా లైట్లు, వసతి గ ృహాల పరిసరాలలో వీధి దీపాలు, పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు పిచ్చి మొక్కలు లేని విధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.వసతి గ ృహాలకు అవసరమైన మరమ్మతులు, నిర్మాణాలకు సొంత శాఖల ద్వారా నే కాకుండా సి ఎస్ ఆర్ ఫండ్స్ రూపంలో, ఎంపీ లాడ్స్ ద్వారా కూడా చేపట్టేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రాధిక , బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన , సోషల్ వెలేఠర్ డిపార్ట్మెంట్ హాస్టల్స్ కోఆర్డినేటర్ శ్రీదేవి, మైనార్టీ వెలేఠర్ అధికారి సబీహ పర్వీన్ ,డీఈవో శామ్యూల్ పాల్ , ఇన్రాస్ట్రక్షన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగిరెడ్డి, అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి రేవతి జోత్స్న , ఆర్డబ్ల్యూఎస్ డీఈ అమల, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ కోఆర్డినేటర్ పుష్పరాజ్ , వెలేఠర్ శాఖల సూపరింటెండెట్ లు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణం కోసం విరివిగా మొక్కలు నాటుదాం






## వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచాలి స్వచ్ఛ దీపావళి గ్రీన్ దీపావళి మనమందరం కాలుష్యం లేకుండా పర్యావరణాన్ని కాపాడాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ .

**తిరుపతి ,చీఫ్ బ్యూరో అక్టోబర్ 18: నంది పత్రిక** స్వర్ణఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ స్వఛమైన గాలి, మంచి వాతావరణం కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వర? ఆంద్ర స్వఛే ఆంధ్ర పై అందరిచేత ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ చేపించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల కార్యక్రమం %----% స్వఛమైన గాలి %--% కాలుష్య రహిత నగరం%----% అనే థీమ్తో ప్రారంభమవుతుందన్నారు . ప్రతి నెల మూడవ శనివారం స్వర? ఆంద్ర స్వఛేఆంధ్ర లో భాగంగా నేడు తిరుపతి నగరపాలక సంస్థ అధ్వర్యంలో నెహ్రూ మునిసిపల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన "స్వరా?ంధ్ర%--%స్వచ్ఛారేధ్రలో నందు పచ్చదనం పరిశు భ్రత కార్యక్రమం ను నిర్వహించి స్వఛమైన గాలి, ఆరోగ్యమైన జీవనం కొరకు శుభ్రమైన గాలిని ఉపయోగించుచండం కోసం మరిన్ని చెట్లను పెంచాలని అప్పుడే స్వర? ఆంద్ర స్వఛే ఆంధ్ర దిశగా ముందుకు వెళ్ళుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించి ప్రతిఒక్కరు మొక్కలను పెంచే విదానాన్ని అవలంభించుకోవాలని తెలిపారు. దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలనన్నారు. స్వఛేదీపావళి గ్రీన్ దీపావళి అని ఈ దీపావళికి మనమందరం పర్యావరణ అనుకూలమైన దీపాలు మరియు కొవ్వొత్తులను ఉపయోగించుకోవాలని, కాలుష్య నివారణ దిశగా ప్రజలు ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి ఒక్కరు దగ్గరగా ప్రదేశాలకు వాహనముల ద్వార కాకుండా నడక ద్వార వెళ్ళుట వలన కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చాన్నారు. స్థానిక తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ "స్వరా?ంధ్ర%--%స్వచ్ఛారేధ్రలో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో పరిశుభ్రత పాటించడం అత్యంత అవసరమైందని ప్రతి నెల మూడవ శనివారం పర్యావరణహిత కార్యక్రమాలు నిరంతరంగా జరుగుతున్నాయన్నారు. గత ఆరు నెలలుగా ప్రజల, ఉపాధ్యాయుల, అధికారులు, స్వఛరేద సంస్థల భాగస్వామ్యంతో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి," అని తెలిపారు."గత నెలలో పార్కు ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటడం వంటి చర్యల ద్వారా పరిశుభ్రమైన గాలి వాతావరణం స ృష్టించడమే మా లక్ష్యం. ఈ నెల కార్యక్రమం 'క్లీన్ ఎయిర్ %--% పొల్యూషన్ ఫ్రీ సిటీ ' అనే థీమ్తో ప్రారంభమవుతోంది. గాలి కాలుష్యం తగ్గించడానికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను తీసుకోవాలని సూచించారు.

"మంచి గాలి ఉన్నచోటే ఆరోగ్యం ఉంటుంది. నేడు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించాలంటే మనందరం చెట్లు నాటాలని ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మంత్రి లోకేష్ రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్గా మలచాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాలను ప్రతీ నెల మూడవ శనివారం నిర్వహిస్తున్నారన్నారు. "ఈరోజు మున్సిపల్ పరిధిలో ఎన్డీఏ కూటమి నాయకులు, మున్సిపల్ కమిషనర్ గారు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఈ సత్కార్యానికి శ్రీకారం చుట్టారని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వరా?ంధ్ర%--%స్వచ్ఛారేధ్ర కార్యక్రమం కింద ప్రతి నెల మూడవ శనివారంనాడు ఒక థీమ్ ఆధారిత అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతోందని. ఈ నెలలో 'క్లీన్ ఎయిర్ %--% పొల్యూషన్ ఫ్రీ సిటీ ' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. "దీపావళి సమీపిస్తున్నందున టపాసుల వల్ల కలిగే గాలి కాలుష్యాన్ని తగ్గించడమే ఈ నెల ప్రధాన లక్ష్యం. ప్రతి వార్డులో క్రాకర్ పొల్యూషన్ తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్, నడక, సైకిల్ వంటి పర్యావరణహిత మార్గాలను ఉపయోగించాలని , చిన్న దూరాలకు కార్ లేదా బైక్ వాడకుండా నడిచి వెళ్లడం అలవాటు చేసుకోవడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చు," అని పేర్కొన్నారు. "పర్యావరణ పరిరక్షణలో భాగంగా నగరంలోని కొత్త భవనాల అనుమతులలో రూఫ్టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు తప్పనిసరి చేశారు. సోలార్ వినియోగం పెరగడం వల్ల విద్యుత్ వినియోగం తగ్గి, శక్తి సంరక్షణ సాధ్యమవుతుందన్నారు.

అనంతరం నెహ్రూ మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను పరిశీలించి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించి దుకాణా దారులకు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్. సి. మునిక ృష?, కార్పొరేటర్ నారాయణ, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్, ఎస్సీ కార్పొరేషన్ మెంబెర్ కుమారమ్మ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన గాలి భావి తరాలకు అందించడం మనందరి కర్తవ్యం

## వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు




**పోరుమామిళ్ల అక్టోబర్ 18 (నంది పత్రిక ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారం 18/10/25 న పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వరా?ంధ్ర- స్వఛే ఆంధ్ర కో ఆర్డినేటర్ బోవిల్ల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించి అనంతరం బొటానికల్ గార్డెన్ లో మొక్కలు నాటి తర్వాత క్యాంపస్ క్లీనింగ్ చేశారు వైస్ ప్రిన్సిపాల్ సగిలి ప్రకాష్ రావు మాట్లాడుతూ విద్యార్థులు కాలుష్య రహిత గాలి వలన ఆరోగ్యానికి ప్రయోజనాలు గురించిప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సులోచన, డాక్టర్ వెంకట రావు, హరిబాబు, యంబడి ఈశ్వరయ్య, శ్రీనివాసులు, పర్వీన్, గురమ్మ, మల్లిఖార్జున, రవిచంద్ర మరియు విద్యార్థులు పాల్గొన్నారు



నంది
ఆదివారం 19-10 -2025

# వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి





## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్ఆర్ కడప జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 18 నంది పత్రిక మైదుకూరు నియోజకవర్గం దువ్వూరులో స్వఛ్ఛ ఆంధ్ర–స్వర? ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వఛరేదర స్వరా?ంధ్ర కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలన్నారు. బయట చెత్తను మండించడం వంటి పనులు మరియు వాయి కాలుష్యాన్ని కలిగించే పనులను తగ్గించుకోవాలని సూచించారు. సైకిల్ మన ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా మన చుట్టుపక్కల వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజలందరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని కోరారుఒిఒక చెట్టు – ఒక జీవితం అనే నినాదంతో పచ్చదనం, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు, విద్యార్థులకు ఆయన వివరించారు. ఒిశనివారం స్వఛ్ఛఆంధ్ర – స్వర? ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మరియు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ లుదువ్వూరు ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం స్వఛ్ఛఆంధ్ర – స్వర? ఆంధ్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి ఎంపీడీఓ ఆఫీస్ నుండి దువ్వూరు పట్టణం మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, మానవహారంగా ఏర్పడి ప్రజలతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించార ఈ కార్యక్రమంలో డిపిఓ రాజ్యలక్ష్మి, మండల అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు





# మెడికల్ కాలేజీ యందు “స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర” లో భాగంగా “ క్లీన్ ఎయిర్” పై అవగాహన కార్యక్రమాలు....



కర్నూలు నంది పత్రిక.....ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల మూడవ శని వారం నిర్వహిస్తున్న “స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమాన్ని కర్నూల్ మెడికల్ కాలేజీ యందు శనివారం అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డా. కె. చిట్టి నరసమ్మ ఆధ్వర్యంలో ఈ నెల ప్రభుత్వం ఇచ్చిన థిమ్ “ క్లీన్ ఎయిర్” కు అనుగుణంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ మెడికల్ కాలేజి కి విచ్చేసిన సందరరేగా సా.సా కార్యక్రమాన్ని ద ృషి లో వుంచుకొని వారిచే మొక్కలు నాటించడం జరిగింది. వారు మాట్లాడుతూ పరిశుభ్రత అన్నది ప్రతిరోజు అవసరమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పర్యావరణాన్ని కాపాడుకోవడం పరిశుభ్రమైన గాలిని తీసుకోవడం పౌరుల బాధ్యత అని తెలిపారు. శనివారం కార్యక్రమ సందరరేగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ “ పౌరందరికి స్వఛ్ఛమైన గాలి తీసుకునే విధంగా వుండాలంటే విద్యార్థులందరూ విధిగా వాహన వినియోగం తగ్గించాలని, వ్యర్థాలను మండించడం చేయరాదని మొక్కలని విరివిరిగా నాటాలని అదేవిధంగా తమనాటిన మొక్కలను పర్యవేక్షణ చేయాలని సూచించారు. కాలేజి చదువులు ముగిశాఖ ఎప్పుడైనా. మొక్కలు పెరిగి పెద్దయ్యాక మొక్కలు నాటడం మరియు విద్యార్థులందరిచే ర్యాలీ చేయించి అనంతరం విద్యార్థులు సిబ్బందిచే “ క్లీన్ ఎయిర్ కోసం విధిగా క ృషి చేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ “ చేయించడం జరిగింది. శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ రఘునందన్ మెడికల్ కాలేజి కి విచ్చేసిన సందరరేగా సా.సా కార్యక్రమాన్ని ద ృషి లో వుంచుకొని వారిచే మొక్కలు నాటించడం జరిగింది. వారు మాట్లాడుతూ పరిశుభ్రత అన్నది ప్రతిరోజు అవసరమని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పర్యావరణాన్ని కాపాడుకోవడం పరిశుభ్రమైన గాలిని తీసుకోవడం పౌరుల బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్, డా. సింధియా శుభప్రద, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ సింధు సుబ్రమణ్యం, ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రవీణ, డాక్టర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ నాగార్జున, డా సాహిల్, డా సురేఖ , లెక్చరర్ సురేష్ కుమార్, యూజీ పిజి వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రగతికి ఐక్యతతో పోరాడుదాం





## కేపియస్ అధినేత ఎం.శ్రీహర్ష పిలుపు
## గుండ్రేవుల ప్రాజెక్టు సాధించి తీరుతాం
## వచ్చే నెల మూడో వారంలో జలదీక్ష
## పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి రావాలి

కర్నూలు నంది పత్రిక...... గొప్ప చరిత్ర ఉన్నప్పటికీ వెనుకబడుతున్న జిల్లా ఉనికి కోసం, దశాబ్దాల సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని కర్నూలు ప్రగతి సమితి (కేపియస్) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపియస్ కార్యాలయంలో ‘కర్నూలుకు తాగునీరు %––% రైతులకు సాగునీరు’ నినాదంతో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతపై శ్రీహర్ష అధ్యక్షతన ‘రౌండ్ టేబుల్ సమావేశం’ నిర్వహించారు. సభ ప్రారంభంలో, గుండ్రేవుల ప్రాజెక్టు డిపిఆర్ సిద్ధం చేసి ముఖ్యమంత్రులతో చర్చించిన రిటైర్డ్ సీనియర్ ఇంజనీరింగ్ అధికారి సుబ్బారాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, విద్యార్థి ఉద్యమ నేతలు, ప్రజా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణ అవసరంపై వివరణాత్మక చర్చలు జరిపారు. జిల్లా నుంచి జాతీయ స్థాయిలో పదవులు పొందిన హేమా హేమిలు ఉన్నప్పటికీ, ఎన్నో కీలక సమస్యలను దశాబ్దాలుగా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల తరబడి పోరాటాలు చేసినప్పటికీ గణనీయమైన ఫలితాలు రాకపోవడంతో పోరాట యోధుల సంఖ్య తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి సందరరేలో యువతే ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని, సాఫ్ట్వేర్, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఎదుగుతున్న శ్రీహర్ష లాంటి వ్యక్తులు పోరాటానికి ముందుకు రావడం శుభపరిణామంగా ఉందని మేధావులు పేర్కొన్నారు. కేపియస్ చేసే పోరాటాలకు పూర్తి స్థాయి మద్దతు ఉంటుందని సమావేశానికి హాజరైనవారు ప్రకటించారు. సమావేశం ముగిసిన తర్వాత, అందరూ చేతులు పైకెత్తి ఐక్యతను వ్యక్తం చేశారు. ఈ సందరరేగా శ్రీహర్ష మాట్లాడుతూ.. పుట్టిన నేలకు రుణం తీర్చుకోవాలని, జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకే కేపియస్ స్థాపించామన్నారు. గత ఐదేళ్లుగా మా వంతుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టామని, జిల్లా అన్ని రంగాల్లో ముందుండటమే మా అంతిమ లక్ష్యమన్నారు. దశాబ్దాల సమస్యలను పరిష్కరించడానికి మేము ముందుండి పోరాడుతామని, పార్టీలకతీతంగా నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి ఉద్యమ నేతలు, మేధావులు మద్దతు ఇస్తే మా పోరాటానికి బలం చేకూరుతుందని తెలిపారు. జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గుండ్రేవులను సాధించేంతవరకు పోరాడుతామని, ప్రతి ఒక్కరూ మాకు తోడుగా రావాలని కోరారు. గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారా కర్నూలు నగర ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతుందని, తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయోజనం లభిస్తుందన్నారు. కాబట్టి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను జిల్లాలోని రాజకీయ పార్టీల నాయకులు తమ అధిష్టానం ద ృష్టికి తీసుకెళ్లాలని శ్రీహర్ష సూచించారు. కార్యక్రమంలో మేధావులు చెన్నయ్య, మన్సూర్, నౌషాద్, విద్యావేత్త జి.పుల్లయ్య, రైతు సంఘం నాయకులు రామక ృష్ణా?రెడ్డి, శేషన్న రెడ్డి, బిజెపి యువజన విభాగం అధ్యక్షుడు సునీల్ రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు రవి, లోకసత్తా పార్టీ డేవిడ్, విశ్వహిందూ పరిషత్ నాయకులు, ప్రతాప్ రెడ్డి, ఇతర నాయకులు హరినాథ్ రెడ్డి, పుల్లారెడ్డి, రాష్ట్ర సర్పంచ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక నైపుణ్యాలుగా మార్చే సురక్షితమైన ప్రయోగ శాల లే స్కిల్ ల్యాబ్ లు ...

## అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. చిట్టి నరసమ్మ...



కర్నూలు నంది పత్రిక.....వైద్య విద్యార్థులు రోగులకు సురక్షితమైన వైద్యాన్ని అందించాలంటే ముందుగా ఆచరణాత్మక నైపుణ్యాలను సురక్షిత ప్రదేశమైన ల్యాబ్ యందు ముందుగా నేర్చు కోవాలి అప్పుడే రోగులకు సురక్షితమైన వైద్యం అందుతుందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ అన్నారు . శనివారం నాడు మెడికల్ కాలేజీ యందు మోర్టాన్ సెమినార్ హాల్ మరియు స్కిల్ ల్యాబ్ లను ఆమె ప్రారంభించడం జరిగింది. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ స్కిల్ ల్యాబ్ వల్ల వైద్య విద్యార్థులు, సిబ్బంది నిజజీవితంలో రోగులపై ప్రయోగించే ముందు ప్రయోగించే ముందు నైపుణ్యాలను ఇక్కడ సాధన చేసుకోవచ్చని వారిని నైపుణ్యాలని మెరుగుపట్టుచుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా 1985 బ్యాచ్ వైద్యులు ఆర్థిక సహాయం అందించడం, అనస్థీషియా విభాగం తమ సొంత నిధులను వెచ్చించేందుకు ముందుకు రావడంతో కాలేజీ పరంగా కొంత నిదులను కేటాయించి తక్కువ కాలంలో పూర్తి చేయగలిగాలిమని దీనివల్ల ఎంతోమంది వైద్య విద్యార్థులతో పాటు అల్లైడ్ సైన్సెస్ విద్యార్థులకు నర్సింగ్ విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సహకరించిన 1985 బ్యాచ్ వైద్యులను అభినందించారు . ఈ కార్యక్రమంలో అనస్థీషియా విభాగాధిపతి డా.జి. విశాల, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శ్రీరాములు, వైస్ ప్రిన్సిపల్ లు డా. సాయి డా.సుధీర్ , డా. రేణుక దేవి డా.విజయానంద్ బాబు, డా.సింధియా శుభప్రద, ప్రొఫెసర్ డా.రామ్ శివ నాయక్,1985 బ్యాచ్ వైద్యులు డా. అద్రూస్, డా. సుధీర్ కుమార్, డా. చంద్ర శేఖర్ అనస్థీ షియా విభాగపు అసోసియేట్, అసిస్టెంట్ లు, పీజీలు పాల్గొన్నారు.

# వాయు కాలుష్య నిర్మూలనలో సైకిల్ వాడకం కీలకం

## నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్

కర్నూలు నంది పత్రిక...... వాయు కాలుష్య నిర్మూలనలో సైకిల్ వాడకం కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు. శనివారం స్వరా?ంధ్ర – స్వఛ్ఛారేధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ వరకు ‘క్లీన్ ఎయిర్’ అంశంపై సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులచే స్వఛ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అలాగే నగరపాలక కార్యాలయంలో సైకిల్ వాడడం వలన కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత, స్వఛ్ఛమైన వాతావరణం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి పాత్ర వంటి అంశాలపై వివరించారు. అధికారులు, సిబ్బంది, డ్వాక్రా మహిళలతో కలిసి కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. వాయు కాలుష్యం మన ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని, ఢిల్లీ లాంటి మహా నగరాల్లో కాలుష్య నివారణకు చేపట్టిన చర్యలు ప్రజలందరూ గమనించాలన్నారు. వ్యక్తిగతంగా సైకిల్ వాడకాన్ని అలవాటు చేసుకుంటే వాహనాల వలన ఉత్పత్తి అయ్యే కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, ఇది కేవలం పర్యావరణానికి మాత్రమే కాదు, వ్యక్తిగత ఆరోగ్యానికి కూడా ఎంతో మేలును చేస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు సైకిల్ వాడకానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిసిపి వెంకటరమణ, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల చూపిన అడుగుజాడలలో ప్రజలు నడవాలి

## ఆంధ్రా ప్రదేశ్ రాష్ట్రంలో రాయలసీమ ప్రాంతంలో డా,, బైరి నరేష్



కర్నూలు నంది పత్రిక...మహనీయుల చూపిన అడుగుజాడలలో ప్రజలు నడవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఎంఎన్ఎస్ జాతీయ అధ్యక్షులు మరియు గాండ్ల సుజాత జాతీయ సమన్వయ కర్త కలిసి 2025 అక్టోబర్ 16 నుండి 21 వరకు పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా 17-10-2025 రోజు కర్నూల్ జిల్లా, కల్లూరు మండలం, ఉలిందకొండ పంచాయితీ, యర్రకత్వ గ్రామానికి ఆహ్వానించడం జరిగింది. గ్రామానికి వచ్చిన బైరి నరేష్ మాట్లాడుతూ మనుషులలో మానవసంబంధాలతో కూడిన బంధుత్వాలు పెరగాలని, మహనీయుల చూపిన అడుగుజాడలలో ప్రజలు నడవాలని పిలుపునిచ్చాడు. ఈ గ్రామానికి నన్ను ఆహ్వానించిన ఎం.ఎన్.ఎస్ నాయకుడు శివశంకర్ కి ప్రత్యేక ఉద్యమాబివందనాలు. ఈ ప్రాంతంలో ఎటువంటి మూఢనమ్మకాల ఘటనలు జరిగిన ముందుండి నడవాలని కోరాడు. ఈ ప్రాంతాల్లో ఇంతకుముందు ప్రయాణం చేశానని మళ్ళీ ఇక్కడికి రావడం ఆనందంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో బైరి అచ్యుత్ రాజు జాతీయ యూత్ అధ్యక్షులు, యర్రకత్వ గ్రామంలోని రామలక్ష్మి, మహాలక్ష్మి, ఎర్రమల, రాముడు, ఆర్టిఐ ఆర్టీఐ జయ్యన్న, అమీర్ భాష,రాజు,రాజు, చిన్న శేషాయ్య,సాగర్ ఇంకా సభ్యులు పాల్గొనడం జరిగినది.

# వాయు కాలుష్యాన్ని నియంత్రించండి

## –పోరుమామిళ్లలో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర

పోరుమామిళ్ల, అక్టోబర్ 18( నంది పత్రిక): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ, రంగసముద్రం పంచాయతీ సంయుక్త ఆధ్వర్యంలో వాయు కాలుష్యాన్ని నియంత్రించే దిశగా స్వఛ్ఛఆంధ్ర – స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. కాలుష్యం లేని వాతావరణం కోసం క ృషి చేస్తామని, నా దేశాన్ని వాతావరణ కాలుష్య కోరల నుంచి రక్షించుకుంటామని విద్యార్థులు, అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం పోరుమామిళ్ల పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు కాలుష్యం లేని వాతావరణం స ృష్టించే దిశగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సైకిల్ ర్యాలీ అంబేద్కర్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ వెంకటయ్య, రంగసముద్రం పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజనాల చిన్న ఓబులేసు మాట్లాడుతూ... రాబోయే కాలము వాయు కాలుష్యంలో చిక్కుకొని మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా తయారయ్యే పరిస్థితి నెలకొందని, కాబట్టి ప్రతి ఒక్కరూ వాయు కాలుష్యాన్ని నియంత్రించి, స్వఛ్ఛమైన వాతావరణాన్ని పెంపొందించే దిశగా క ృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సాధ్యమైనంతవరకు మోటార్ సైకిల్ మీద ఒక్కరుగా ప్రయాణించడం తగ్గించాలని అన్నారు. సైకిళ్ళను, ఎలక్ట్రిక్ వాహనాలను, బ్యాటరీ వాహనాలను ఎక్కువగా వాడుకలోకి తీసుకురావాలని, తద్వారా వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి స్వఛ్ఛమైన గాలిని అందించేందుకు వీలుపడుతుంది అన్నారు. విరివిగా చెట్లను పెంచాలని, సోలార్ విద్యుత్ వినియోగం పెంచాలని అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకొని భవిష్యత్ తరాలకు స్వఛ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి అన్నారు.



నంది పత్రిక
ఆదివారం 19-10-2025

## ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా సిద్ధం చేయండి.

### మేయర్ డాక్టర్ శిరీష



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 18నంది పత్రిక** నగరంలోని ప్రజలకు ఉపయోగకరమైన అభివృద్ధి పనులతో కూడిన జాబితా(మినిట్స్)ను సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులకు సూచించారు. జరగబోవు కౌన్సిల్ సమావేశంలో చర్చించనున్న మినిట్స్ పై కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో అన్ని వార్డులకు సంబంధించిన అభివృద్ధి పనులు తదితర వాటితో సిద్ధం చేసిన జాబితాను వివరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రామానికంగా తీసుకుని వాటిని పరిష్కరించేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని వార్డులకు ప్రాధాన్యతనిస్తూ జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ ఆయా వార్డులోని కార్పొరేటర్లు ఇచ్చిన వినతులను, నగరంలో పర్యటించిన సమయంలో ప్రజలు తెలిపిన సమస్యలను, ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను పరిష్కరించేలా జాబితా సిద్ధం చేశామని తెలిపారు. ఏవైనా మార్పులు, చేర్పులు చేసి తుది జాబితా సిద్ధం చేయాలని మేయర్ తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష?, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వరరావు, మేనేజర్ హాసిమ్, డి.ఈ లు, ఏసీపీ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ర్యాలీ




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక** పట్టణంలో శనివారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం ఎంవీఐ రవిశంకర్ నాయక్ పట్టణంలోని మోటార్ బైక్ షో రూములను సందర్శించారు. ఈ సందర్భేగా నిర్వహించిన ర్యాలీని ఎంవీఐ రవి శంకర్ నాయక్ జండా ఊపి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని రద్దు చేయడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలకు ఎంత ఊరట లభించిందన్నారు.

## బాణాసంచా దుకాణాలను తనిఖీ చేసిన ఫైర్ అధికారి



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణ శివారులోని హోల్ సేల్ బాణాసంచా దుకాణాలను దీపావళి పండుగ సందర్భేగా అగ్నిమాపక దళ అధికారి భీముడు నాయక్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భేగా దుకాణంలోని స్టాక్ నిలువలను ఆయన పరిశీలించారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను అతిక్రమించి టపాకాయలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను ఫైర్ ఆఫీసర్ భీముడు నాయక్ హెచ్చరించారు.

## నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయం చేయాలి ఎంఈఓ అనురాధ



**చాగలమర్రి అక్టోబర్ 18 నంది పత్రిక** చాగలమర్రి మండలంలో మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొంది పాఠశాలల్లో బాధ్యతలు చేపట్టిన నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు న్యాయం చేయాలని మండల విద్యాశాఖ అధికారి అనురాధ తెలిపారు. మండలంలోని పెద్ద బోధనం గ్రామంలో శనివారం టీచర్లతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ దాక్షాయిని ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. నూతన ఉపాధ్యాయులు రికార్డులను సక్రమంగా నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

## 16 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**ఎమ్మిగనూరు అక్టోబర్ 18,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని నందవరం మండలంలోని పలు గ్రామాల బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. మొత్తం 16 మందికి గాను రూ. 8,53,968 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. నాగలదిన్నె గ్రామానికి చెందిన షేక్ షానవాజ్ 115000 రూపాయలు, పాతికే చిన్న వీరేష్15000,గురజాల గ్రామానికి చెందిన జి. సురేంద్ర రెడ్డి 109660, కనకవీడు పేట గ్రామానికి చెందిన కురువ శ్రావణి %=౦%. 86180, నందవరం గ్రామం గౌడ్లవీధి జంగం వేంకటేశ్వర్లు 71409,వడ్డే వీరికి చెందిన వడ్డే హేమరాజ 38541,మాల వీధి కి చెందిన మంత పొంపయ్య 26084,మకర వీధికి చెందిన కాసింబి 35000, హాస్టల్ వీధిక, మెయిన్ రోడ్డు కమ్మరి చంద్ర 35000, బీసీ కాలనీ ఈ సుధాకర్ 53289, జోగి సరోజ 20524,కనికివీడు గ్రామానికి చెందిన కె.సోమేశ్వరమ్మ 36327, కొమ్ము యోహాన్ 1318840,టి సోములు గూడూరు గ్రామానికి చెందిన గుర్రేవోలశంకర్ రెడ్డి38000, నాది కైరవడి గ్రామానికి చెందిన పి.పద్మరాగం యోహాన్ 27114, మాచపురం గ్రామానికి చెందిన సప్పోగు ప్రవీణ కుమారి 15000,ఇలా ఇప్పటి వరకు 122 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 1 కోటి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మిగనూరు నియోజకవర్గా ప్రజలు అందుకున్నారు అని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వరెడ్డి తెలిపారు.



## టపాసుల విక్రయం పై నిబంధనలు తప్పనిసరి

### టపాసుల దుకాణాలను తనిఖీ చేసిన లీగల్ మెట్రాలజీ అధికారులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక** పట్టణ సమీపంలోని శ్రీ వినాయక క్రాకర్స్ దుకాణాన్నిశనివారం జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. డోన్ సెక్టార్ తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో హోల్ సేల్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భేగా వారు మాట్లాడుతూటపాకాయలు విక్రయించే బాక్సులపై సంవత్సరము, తయారు తేదీ, ఫ్యాక్టరీ చిరునామా తదితర వివరాలు లేకపోవడంతో వినాయక క్రాకర్స్ దుకాణాలపై కేసులు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు. టపాకాయల విక్రయదారులు అందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. టపాసుల విక్రయంపై నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతిక్రమిస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని వాటిని అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు లైసెన్స్ పొందినవారు టపాసుల అమ్మకాల అనుమతి ఎన్ని రోజులో పాటు ఇచ్చారు ఆ నిబంధన ప్రకారమే అమ్మకాలు జరపాలన్నారు జీఎస్టీ సేవ్ చేయడం వలన ధరలు కూడా తగ్గాయని సూచించారు అధిక ధరలకు టపాసులు అమ్మిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు ప్రజలకు నిర్దేశించిన ప్రకారమే అమ్మకాలు జరపాలని సూచించారు. దీపావళి బాణాసంచా అమ్మకం దుకాణాలను పాఠశాలలు ఆస్పత్రులు పెట్రోల్ బంకులకు దూరంగా తాసిల్దార్లు తీసి ఇచ్చిన బహిరంగ ప్రదేశాలలో మాత్రమే విక్రయించాలని దుకాణాల మధ్య కనీసం ఐదు మీటర్ల దూరం పాటించాలని ఇసుక బకెట్లు ఫైర్ సేఫ్టీ సామాగ్రి వాటర్ డ్రమ్ములు అందుబాటులో ఉంచుకోవాలని వాహనాలు పార్కింగ్కు పోర్టులు ఏర్పాటు చేయాలని సూచనలు చేశామన్నారు. తెల్ల కాగితంపై టపాసుల ధరలు ఏ దుకాణంలో అయినా వస్తువులు కొనుగోలు చేసిన ఆ దుకాణానికి సంబంధించిన దుకాణం లైసెన్స్ టిన్ నెంబర్ జీఎస్టి నంబరు ముద్రించి ఉన్న కాగితం పైనే బిల్లులు ఇవ్వాలన్నారు. ఈ తనిఖీలలో కార్యాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశానికి హాజరైన కోనేరు



**ఎమ్మిగనూరు అక్టోబర్ 18,(నంది పత్రిక)** నందవరం విశ్వహిందూ పరిషత్ కార్యాలయం లో జరిగిన విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సమావేశ కార్యక్రమానికి ఎమ్మిగనూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ పార్టీల భేదం లేకుండా హిందూ సమాజం కోసం అందరం పనిచేయాలని మన ఐక్యత క్రమశిక్షణతో కూడుకున్నదిగా ఉండాలని చెప్పారు.ప్రతి రోజు హిందూ యువకులు గ్రామ గ్రామాన సమావేశం అవుతూ గ్రామంలో హిందూ సంఘటితమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.కార్యకర్తలు ఇటీవల ఎమ్మిగనూరులో వినాయక నిమజ్జనం సందర్భేగా సిఐ శ్రీనివాసులు నిమజ్జనం నిర్వాహకులను బూటు కాళ్లతో తన్నడం పై ఇంతవరకు పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర నిరసనను వ్యక్తపరచగా ఇది కేవలం ఒక రాజకీయ అండతో జరుగుతున్న పని అని సిఐ శ్రీనివాసులు పై చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించేది లేదని చట్టపరమైన అన్ని చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నామని ఇటువంటి దుశ్చర్యలు హిందువులపై మరోసారి జరిగే అవకాశం లేకుండా చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.హిందువులు సంఘటితంగా లేని కారణంగానే ఇటువంటి దౌర్జన్య సంఘటనలు అధికారులు చేయగలుగుతున్నారని అందుకు రాజకీయ నాయకులు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా ప్రచార ప్రసార ప్రముఖ కేసిరెడ్డి ఉపేంద్ర,మంత్రాలయం ప్రఖండ అధ్యక్షులు శ్రీ వర్ధన్ గౌడ్,ప్రఖండ జగదీష్,ప్రఖండ గోరక్ష ప్రముఖ గోవర్ధన్ నాయుడు,కండ గోరక్ష కార్యదర్శి జిముకల రవికుమార్,కండ గోరక్ష తోట రమేష్, ఉపాధ్యక్షులు చుక్క వీరేష్,సహకార దర్శి జిముకల గణేష్,బజరంగ్ దళ్ వినోద్,పవన్ కుమార్,దొడ్డి హేమంత్,గురజాల హనుమంతు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయంలో దసరా ఆయుధ పూజ

### రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) అక్టోబర్ 18 కుప్పం :** కుప్పం మండలం చెక్కునత్తం సచివాలయంలో దసరా ఆయుధ పూజ కార్యక్రమం శనివారం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం పారిశుద్ధ కార్మికులకు కానుకలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహ కార్యదర్శి మణి, స్థానిక నాయకులు బీరప్ప, మునిరత్నం, తిమ్మప్ప, బాలు, వెంకటాచలం, రమేష్, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా కేసముద్రం జోన్ అధ్యక్షులుగా జోగు డాంగయ్య ఎన్నిక.



**కేసముద్రం, అక్టోబర్ 18(నంది పత్రిక):**తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు పాఠశాలల యాజమాన్యం(ట్రస్మా) కేసముద్రం జోన్ (కేసముద్రం, ఇనుగుర్తి, గూడూరు, నెల్లికుదురు మండలాలు) అధ్యక్షులుగా ఉప్పరపల్లి గ్రామంలోని లాల్ బహదూర్ పాఠశాల కరస్పాండెంట్ జోగు డాంగయ్య ఎంపికైనట్లు ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కేసముద్రం జోన్ జనరల్ బాడీ సమావేశంలో ఎన్నికలు జరిగాయని, ఇనుగుర్తి గ్రామంలోని ప్రతిభ స్కూల్ కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య ప్రధాన కార్యదర్శిగా, గోవిందాపురం గ్రామంలోని గౌతం కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ మేకల యాకయ్య కోశాధికారిగా ఎంపికైనట్లు తెలిపారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జోన్ పరిధిలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు పింగిలి శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్ గా టి. అజయ్ కుమార్



**ఆదోని ప్రతినిధి, /అక్టోబర్ 18,నంది న్యూస్:** జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్)లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్న తోట అజయ్ కుమార్ ఆదోని ఇన్చార్జి సబ్ కలెక్టర్గా ఈరోజు (శనివారం) బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య ఉన్న తనను నేరుగా కలిసి విన్నవించుకుంటే సమస్య పరిష్కారం చేస్తానని తెలిపారు. తనకు ఆదోని లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. రెవెన్యూ సంబంధించిన ప్రతి అంశాన్ని కూడా పరిష్కార మార్గానికి ముందుండి నడుపుతాను అన్నారు. అధికారులంతా కూడా సమన్వయంతో పని చేస్తూ ముందుకు సాగాలని సూచించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే కాలుష్య నివారణ



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 18 (నంది పత్రిక):** పరిసరాల పరిశుభ్రత తోనే కాలుష్యాన్ని నివారించవచ్చని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం స్వర్ణఆంధ్ర – స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం లో భాగముగా వాయు కాలుష్య నివారణ చర్యలు పైమండల పరిషత్ కార్యాలయం నుంచి అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు మరియు సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భేగా ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, మొక్కలు నాటాలని స్లోగన్లను పలుకుతూ అమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలి వరకు వ్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరివేక్షణ అధికారి సుబ్రహ్మణ్యం, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, రుద్రవరం పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి రామకృష్ణ?, టిడిపి నాయకులు గురుమూర్తి, మండల పరిషత్ సిబ్బంది , ప్రజా ప్రతినిధులు , పంచాయతీ , సచివాలయ సిబ్బంది , ఉపాధి ,వెలుగు సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసా పురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 18 (నంది పత్రిక):** రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో కుంకుమార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కర్నూలు, కడప ,నంద్యాల ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు.

## మాదిగల విజయోత్సవ మహా సభ జయప్రదం చేయండి చలో నంద్యాల



**కర్నూలు నంది పత్రిక...** ...కర్నూలుజిల్లా రాజ్ విహార్ సెంటర్ అంబేద్కర్ భవనం నందు అక్టోబర్ 25వ తేదీన నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్ లో జరగబోయే ఏపీ ఎమ్మార్పీఎస్ 12వ వార్షికోత్సవం మరియు ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. అనంతరం విలేకర్ల సమావేశంలో సూరిబాబు, ధరూర్ గోపి, భైరాపురం రాజు మాట్లాడుతూ 25/10/2025వ తేదీన నంద్యాలలో జరగబోయే విజయోత్సవ మహాసభ కు కర్నూలు జిల్లా నుండి పెద్ద ఎత్తున జన సమీకరణ సేకరించి గ్రామ, మండల,జిల్లా నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొని 12వ వార్షికోత్సవం మరియు ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభ విజయవంతం చేయగలరని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్. ఎం. డి. ఫరూక్ మైనార్టీ%౦% న్యాయశాఖ మంత్రివర్యులు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి , మాదిగ సామాజిక వర్గానికి చెందిన కోడుమూరు నియోజకవర్గ శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి , పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు , సింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి , మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు యం. ఎస్. రాజు , నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త జయసూర్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు సూరిబాబు, ధరూర్ గోపి, భైరాపురం రాజు, రెడ్డి పోగు రాశేఖర్, బడదల దస్తగిరి , తిరుమలేశు, మీసాల దాసు రావు, ఇసాక్ తదితర ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొనడం జరిగినది.

## భారతీయ జనతా పార్టీ...

### - రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గా డాక్టర్ కోడిగంటి శ్రీధర్



**తిరుపతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 18నంది పత్రిక** భారతీయ జనతా పార్టీ పివిఎన్ మాధవ్ శనివారం రాష్ట్ర మీడియా ప్యానలిస్టు( నిపుణుల మండలి సభ్యుడు) సభ్యులను రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి ఒకరిని ఎంపిక చేసుకొని నూతనంగా సభ్యుల పేర్లను ప్రకటించడం జరిగినది. అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ప్రకటన మేరకు తిరుపతి జిల్లా నుంచి శ్రీ వైద్యశాల ప్రొప్రైటర్ డాక్టర్ కోడిగంటి శ్రీధర్ పేరును ప్రకటించారు. ఈ సందర్భేగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర మీడియా నిపుణుల మండలి సభ్యుడు డాక్టర్ శ్రీధర్ స్థానిక అకారంపల్లి లోని తన వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ఈ పదవి ప్రకటించడం పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, దేశంలోని పార్టీ జాతీయ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆధ్యాత్మిక తిరుపతి నగరం నుంచి తనను ఎంపిక చేసుకోవడం శుభ పరిణామంగా భావిస్తూ దేవదేవుడి ఆశీర్వచనం వల్లే తనకు ఈ పదవి వరించినట్లు భావిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆధ్యాత్మిక నగర అభివృద్ధికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా తన గొంతుకను ఎల్లప్పుడు వినిపిస్తూ, జిల్లా ప్రజలు ఎదుర్కొనే [illegible] ప్రతిసమస్యకు పరిష్కారమార్గాన్నికనుగొనే ప్రయత్నం చేస్తుంటానని పేర్కొన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.

## ఇనుగుర్తిలో సంపూర్ణ బంద్ చేపట్టిన బిఆర్ఎస్, కుల సంఘాలు.



**కేసముద్రం, అక్టోబర్ 18(నంది పత్రిక):** బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ శనివారం బిఆర్ఎస్, కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బంద్ కు ఇనుగుర్తి మండలం మున్నూరుకాపు సంక్షేమ సంఘం సంపూర? మద్దతు తెలిపింది. శనివారం ఇనుగుర్తిలో బంద్ చేపట్టి పెద్ద బస్టాండ్ సెంటర్ లో మున్నూరుకాపు సంక్షేమ సంఘం కోశాధికారి ఆది చందు మాట్లాడుతూ ప్రస్తుతం బిసిలకు 42 శాతం విద్య, వైద్య, రాజకీయ రంగంలో రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిల్లును అమోదించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కు సంపూర? మద్దతు తెలిపిన రాజకీయ పార్టీలకు, అన్ని కుల సంఘాల బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మున్నూరు కాపు సంక్షేమ సంఘ అధ్యక్షులు పింగళి శ్రీనివాస్, కేసముద్రం పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, గుండ వెంకన్న, తొర్రూర్ మార్కెట్ మాజీ డైరెక్టర్ కసరబోయిన విజయ్, చిన్నముప్పారం మాజీ సర్పంచ్ చీకటి ప్రవీణ్, ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ మామిడి శోభన్, కోమటిపెల్లి మాజీ సర్పంచ్ నీలం యాకన్న, బండి శ్రీను, మలిశెట్టి రవి, వివిధ బిసి సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ మా జన్మ హక్కు.. సాధించి తీరుతాం -బీసీ సంఘాలు



**వెల్దండ అక్టోబర్ 18 నంది పత్రిక.. దినపత్రిక:** వెల్దండ మండల కేంద్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల న్యాయమైన వాటా కోసం శనివారం చేపట్టిన బంధు వెల్దండలో విజయవంతమైంది. బీసీ సంఘాలు , బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు వెల్దండలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, పార్టీలతో పాటు ఎమ్మార్పీఎస్, గిరిజన, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున రోడ్డు పైకి తరలివచ్చి ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి బీసీ నాయకులు పురుషోత్తమ చారి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కోరడం న్యాయబద్ధమైన పోరాటమని ఎవరెన్ని అడ్డంకులు స ృష్టించినా బీసీ ప్రజలంతా పార్టీలకతీతంగా ఏకమై సాధించుకుంటామని, రిజర్వేషన్ పొందడం మా జన్మ హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి, ఎర్ర శీను ముదిరాజ్, కొయ్యల పుల్లయ్య,బీఆర్ఎస్వీ యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి లింగం, బాణావత్ హనుమంతు నాయక్, మంగళగిరి శ్రీను, రాజు నాయక్, సిర్సనగండ్ల శేఖర్ ,నరసింహ, యువ నాయకులు గండికోట రాజు, జంగిలి ఆనంద్, మట్ట భరత్ గౌడ్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



# రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు సర్టిఫికెట్లు అందజేసిన ఎంపీ నాగరాజు

## స్కిల్ డెవలప్మెంట్ కి కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందన్న ఎంపీ



**కర్నూలు నంది పత్రిక....** రాష్ట్రంలో నైపుణ్యాభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. రాష్ట్ర నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాసాధికారత కేంద్రం లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు...ఈ సందరరేగా ఎంపీ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి నిపుణులుగా తీర్చిద్దిదాలన్న సంకల్పంతో 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి అనేక మంది యువతకు శిక్షణ ఇస్తే, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపి ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్ ను నిర్వీర్యం చేయడమే కాకుండా, నైపుణ్యాభివ ృద్ధి సంస్థలో భారీ కుంభకోణం జరిగిందంటూ తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబు ను అరెస్ట్ చేశారన్నారు...అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం చంద్రబాబు నైపుణ్యాభివ ృద్ధి సంస్థ ద్వారా యువతి యువకులకు ఉచిత శిక్షణలు ఇస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిపిస్తున్నారని తెలిపారు..

# మండలంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి: ఆర్ ఏ వి ఎఫ్

**ఎమ్మిగనూరు అక్టోబర్18,(నంది పత్రిక)** నందవరం మండలం లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందరరేగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు క ృష? మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న సరస్వతి,రెయిన్బో,జీనియస్ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ లోనే బుక్స్,బట్టలు,షూస్ అమ్ముతూ వ్యాపార సముదాయంగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు.అలాగే అడ్మిషన్ ఫీజు పేరుతో సైతం అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు చెట్ల కింద చదువులు బోధిస్తూ కనీస మౌలిక వసతుల ప్రమాణాలు కూడా పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహిస్తున్నారని వారు అన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి పాఠశాలలను సీజ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్ లను వెంటనే అమలు చేయాలి.







## చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ డిమాండ్.

**కేసముద్రం, అక్టోబర్ 18(నంది పత్రిక):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా చేతి వ ృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించినా, కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ మాత్రం రాత్రి అనుకొని తెల్లారి పార్లమెంట్లో పెట్టి అమలు చేశారని, బీసీ రిజర్వేషన్లపై ఆరు నెలలైనా ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ యం.వి.రమణ మాట్లాడుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో చేసిన తీర్మానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసి, రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అఖిలపక్షాన్ని కలుపుకొని కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచాలన్నారు. రాష్ట్ర బంద్ విజయవంతానికి బంద్ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో బీసీ రిజర్వేషన్స్ అమలు కోసం ఉద్యమాలను మరింత ఉధ ృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సమ్మిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో బిసి బిడ్డలు 60 శాతం పైబడి ఉండి కూడా గత కొన్ని దశాబ్దాలుగా సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్నీ అంశాలలో అణిచివేయబడుతున్నారని, బిసి వర్గాల ప్రజలు ఇప్పటికైనా రాజకీయ పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పోరాడి మనమేంతో మనకంత వాటాను దక్కించుకోవాలని అన్నారు. పార్టీపరంగా ఇచ్చే రిజర్వేషన్ లు శాశ్వతం కాదనీ రాజకీయ పార్టీలు వేసే ఎత్తుగడల్లో పావులు కావొద్దని, 42 శాతం రిజర్వేషన్ న్యాయపరమైన రాజ్యాంగంలో పొందుపరుచబడిన విషయమన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ కోటా రిజర్వేషన్ తోనే 50 శాతం రిజర్వేషన్ ఎత్తివేత క్రాస్ అయ్యిందని, ఆ రోజుతోనే 110 శాతం రిజర్వేషన్ లో భారత రాజ్యాంగ వ్యవస్థ ఉందన్న విషయాన్ని కోర్టులు గుర్తించాలన్నారు. 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో 60 శాతం పైబడి ఉన్న బిసి బిడ్డలు ఇంకా అర్రులు జాపి అడుక్కునే పరిస్థితి రావడం డా.బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి కూడా మచ్చ అన్నారు. రాజ్యాధికారంతోనే దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం జరుగుతుందని, అప్పుడే భారత రాజ్యాంగ వ్యవస్థ విలువ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రజక వ ృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.ఆశయ్య, జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్, బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ్మ, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.స్కైలాబ్ బాబు, సిఐటియు నాయకులు జి.నరేష్, వివిధ రాష్ట్ర వ ృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేకుండా, అక్రమంగా బాణా సంచా విక్రయిస్తే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక......** లైసెన్స్ లేకుండా, అక్రమంగా బాణా సంచా విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. శనివారం వీడియో కానారేన్స్ ద్వారా ఆర్డీవోలు, తహసీల్దార్ లతో బాణా సంచా విక్రయంపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాకాయలు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవోలు, తహసీల్దార్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, అలాగే బాణా సంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.వీడియో కానారేన్స్ లో ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల త్వరిత పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలి.

## జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.





**కేసముద్రం, అక్టోబర్ 18(నంది పత్రిక):** పోలీస్ సిబ్బంది విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాదతో వ్యవహరించి, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా క ృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ కేసముద్రం సర్కిల్ లోని కేసముద్రం, ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ లను మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్లలో పలు విభాగాలను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. సిబ్బంది విధులు, రికార్డుల నిర్వహణ, మౌళిక వసతులు, ప్రజలతో సంబంధాలపై ఎస్పీ సమీక్షించారు. ప్రజలను కలసి పోలీస్ సేవల పట్ల వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యవస్థ కాపాడడంలో ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఎస్పీ తో పాటు కేసముద్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతికిరణ్, ఇనుగుర్తి ఎస్ఐ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



# కేసముద్రం లో బిసి బంద్ నిర్వహించిన రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు.







**కేసముద్రం, అక్టోబర్ 19(నంది పత్రిక):** బిసి లకు 42 శాతం రిజర్వేషన్ కు చట్ట బద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా బిసి జాక్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ బందు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపినా బందులో మాత్రం ఎవరికీ వారుగానే పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి లకు న్యాయం చేయాలంటూనే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రచారం చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా శాసనసభలో చేసిన ఏకాభిప్రాయ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా మోకాలడ్డుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర రావు అన్నారు. చెయ్యాల్సిన మోసం బీసీలకు చేస్తూనే బిజెపిపై అనవసర రాద్ధాంతం కాంగ్రెస్ వాళ్ళు చేస్తున్నారని బిజెపి మండలాధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందు దొందేనని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర శాసన సభలో ఏకాభిప్రాయం సాధించిన కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చేలా పార్లమెంట్ లో పోరాడడంలో విఫలమయ్యారని, కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన మెజారిటీ పార్లమెంట్ లో ఉన్న బిల్లు ఆమోదించకుండా తాత్సారం చేస్తున్నారని, ఇప్పటికైనా అధికార కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈ ఆయా పార్టీల నాయకులు మండలంలోని వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలను బంద్ చేయించారు.







# జుట్టు ఆరోగ్యం ఎలా..?





మంత్రాలయం సెప్టెంబరు18 (నందిదినపత్రిక ప్రతినిధి) చాలామంది మహిళలు తమ జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడం కోసం సహజ పద్ధతులు, ఇంటి చిట్కాలపై ఆధారపడుతుంటారు. ఇందుకోసం ఇంట్లోలభించే సహజ పదార్థాలనే ఉపయోగిస్తుంటారు.వీటిలో బియ్యం నీరు ప్రధానంగా చెప్పుకోవాలి. కొంతమంది నిపుణుల అభిప్రాయం ప్రకారం బియ్యం కడిగిన నీరు జుట్టుకు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుందని చెబుతున్నారు. అందుకే ఈరోజు బియ్యం కడిగిన నీటిని వినియోగం, కొన్ని ఉపయోగాలను గురించి ఇక్కడ తెలుసుకుందాం. వెంట్రుకల యొక్క అందాన్ని పెంచడంలో బియ్యం కడిగిన నీరు ప్రత్యేక పాత్ర పోషిస్తుంది. బియ్యంలో కార్బొహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇనోసిటోల్ అనే ఒక కార్బోహైడ్రేట్ వల్ల జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. ఈకార్బొహైడ్రేట్ సాధారణంగా బియ్యం కడిగిన నీళ్లలో ఎక్కువగా ఉంటుంది. అందువల్ల జుట్టును బియ్యం కడిగిన నీళ్లతో వాష్‌చేసు కోవటం వల్ల జుట్టుఒత్తుగా పెరుగుతుంది. నల్లగామెరుస్తూ మ ృదువుగా మారుతుంది. ఇది మీజుట్టు మూలాల్లో సరైన విటమిన్ల లోపాన్నిపూరిస్తుంది. బియ్యం కడిగిన నీళ్లతో తల స్నానం చేయటం వల్ల చుండ్రు పోతుంది. తలపై ఉండే చిన్న చిన్న పొక్కులు వంటివి కూడా తగ్గిపోతాయి. జుట్టు నిగనిగలు ఆడుతుంది.జుట్టు పెరుగుదలలో బియ్యం నీరు పరోక్ష పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టుకు అదనపు మెరుపును అందిస్తుంది. కాబట్టి, మీరు బియ్యం కడిగిన నీటిని ఉపయోగించవచ్చు. కావాలంటే, మీరు రైస్ వాటర్ హెయిర్ స్ప్రేని కూడా ఉపయోగించవచ్చు. ఎందుకంటే ఇది మీజుట్టు మీద రక్షణ పొరను ఏర్పరుస్తుంది. కాబట్టి ఎటువంటి హానికరమైన పదార్థాలు మీ జుట్టును నేరుగా ప్రభావితం చేయవు. అలాగే, హెయిర్ మాస్క్‌గా కూడా ఉపయోగించవచ్చు. దీనికోసం ఒక గిన్నెలో అవిసె గింజల పొడి, బియ్యం పిండిని కలపండి. ఇందులో కొన్ని చెంచాల బియ్యం నీటిని కలపాలి. చిక్కటి మిశ్రమం తయారు చేసుకుని, జుట్టు మొత్తానికి బాగా పట్టించాలి. దీంతో మంచి ఫలితాలను పొందుతారు. జుట్టును వాష్ చేయడానికి ఉపయోగించడం వల్ల కూడా ప్రభావం ఉంటుంది. ఇది మీజుట్టు అందాన్ని కాపాడుకోవడానికి ఒక్క బియ్యం నీరే వందపాళ్లు ఉపయోగపడుతుంది. కాబట్టి, బియ్యం కడిగిన నీటిని జుట్టు మూలాల్లోకి పట్టించినెమ్మదిగా మసాజ్ చేయండి. ఇది మీ జుట్టును అందంగా, మెరిసేలా చేస్తుంది. కానీ, ఇక్కడ కొన్ని జాగ్రత్తలు కూడా తప్పనిసరి సంప్రదించటం ఉత్తమం అంటున్నారు నిపుణులు.

## మండలంలోని ఉన్న ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి: ఆర్ ఏ వి ఎఫ్



ఎమ్మిగనూరు అక్టోబర్18,(నంది పత్రిక) నందవరం మండలం లో ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులు కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు క ృష? మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న సరస్వతి,రెయిన్బో,జీనియస్ పబ్లిక్ స్కూల్ ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ స్కూల్ లోనే బుక్స్,బట్టలు,షూస్ అమ్ముతూ వ్యాపార సముదాయంగా మార్చారని ఆవేదన వ్యక్తంచేశారు.అలాగే అడ్మిషన్ ఫీజు పేరుతో సైతం అధిక ఫీజులు వసూలు చేస్తూ మరియు చెట్ల కింద చదువులు బోధిస్తూ కనీస మౌలిక వసతుల ప్రమాణాలు కూడా పాటించకుండా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అర్హత లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహిస్తున్నారని వారు అన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి ఇలాంటి పాఠశాలలను సీజ్ చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ఎమ్మిగనూర్ లేధర్ సొసైటీకి పూర్వ వైభోగం తీసుకువస్తాం: ఎమ్మెల్యే బివి



ఎమ్మిగనూరు అక్టోబర్ 18,(నంది పత్రిక) ఎమ్మిగనూరు పట్టణంలోని పద్మశ్రీ మాచాని సోమప్ప ఏర్పాటు చేసిన లెదర్ సొసైటీని అన్యాక్రాంతం కాకుండా అందులో జరుగుతున్న దోపిడిని అరికట్టి పూర్వ వైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.శనివారం కలగొట్ల రోడ్డు నందు ఉన్న లెదర్ సొసైటీని ఆయన పరిశీలించారు. అనంతరం సొసైటీ సభ్యులు సమస్యలు విని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.లక్షల కోట్ల విలువైన సామాగ్రిని తరలించే ప్రయత్నం జరుగుతుందని ప్యూర్ లెదర్ ను తయారు చేస్తున్న షేర్ హోల్డర్స్ మరియు దళిత సామాజిక వర్గానికి చెందిన వారి యొక్క క ృషిని కష్టాన్ని వారికే చెందకుండా ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చి పనిచేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని ఆయన తెలిపారు.సొసైటీలో సభ్యులు కాకుండా బ్రతికున్న వారిని చచ్చినట్టుగా చచ్చిన వారిని బ్రతికున్నట్టుగా చిత్రీకరించి సొసైటీ కి సంబంధం లేని వారిని సొసైటీలో చేర్చి,సొసైటీ లేదంటూ ప్రచారం చేస్తూ మాయాజాలం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రకృతిలో జీవవైవిధ్యం ఎంత ఉందో, జీవవైరం కూడా అంతే బలంగా ఉంటుంది.

### -తాటిని తన్నే వాడుంటే, దాని తల పగులగొట్టేవాడు మరొకడుంటాడు.



మంత్రాలయం అక్టోబరు18 (నందిదినపత్రిక ప్రతినిధి) ప్రక ృతిలో జీవ జంతుప్రపంచంలో వైవిధ్యం ఎంత ఉందో ఆజన్మాంతం కొనసాగే శత్రుత్వం కొన్ని జీవుల మధ్య జీవవైవిధ్యం ఎంత ఉందో జీవవైరం కూడా అంతే కనిపిస్తుంది.పిల్లి, ఎలుక పోరాటం గురించి మాట్లాడుకున్నట్టే, పాము ముంగిస శత్రుత్వం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఇవి పొరపాటున ఎదురు పడ్డాయంటే, భీకరయుద్ధం జరగాల్సిందే! అసలు ఈరెండు జీవుల మధ్య ఇంతటి వైరం ఎందుకు? విషసర్పాలను చూస్తే ముంగిసకు కోపం ఎందుకు? ముంగిసను చూస్తే పాముకు అంత భయం దేనికి? ఈఉత్కంఠ భరితమైన రహస్యాలను పరిశోధకులు ఎలా ఛేదించారో చూద్దాం. పాములే ఎందుకు తోక ముడుస్తాయి? ఎవరైనా తరచూ గొడవ పడుతుంటే పాము, ముంగిసలా కొట్టు కుంటున్నారని అంటుంటాం. ఈపోరాటంలో ఎక్కువ భయపడేది, ఓడిపోయేది మాత్రం పాములే! అందుకు కారణం ముంగిసల్లో ఉన్న ప్రత్యేకమైన పోరాట నైపుణ్యం విషాన్ని తట్టుకునే శక్తిముంగిస శరీరంలో అసిటిలకొలైన్ రెసెప్టార్స్ ఉంటాయి. ఇవి పామువిషం శరీరంలోకి వెళ్లి నాడుల మీద ప్రభావం చూపకుండా అడ్డుకుంటాయి. అందుకే ఎన్నిసార్లు కాటు వేసినా వెనక్కి తగ్గకుండా, ఇంకా వేగంగా పాముపైకి దూకి కొరికేస్తాయి. అత్యంత వేగవంతమైన దాడి మెరుపు చేస్తుంది పాము చురుకుగా ఉంటుంది అనుకుంటే, ముంగిసలు అంతకంటే వేగంగా ఉంటాయి.పాము కదలక ముందే మెరుపు వేగంతో దాడిచేస్తూ, దానికి మెలికలు తిరగడానికి కూడా అవకాశం ఇవ్వకుండా చేస్తాయి. తప్పించుకునే నేర్పు పాముకాటు నుంచి తప్పించు కునే నైపుణ్యం ముంగిసలకు సహజంగానే ఉంటుంది. ముఖ్యంగా తలపైన కాటు పడితేనే ప్రమాదం కాబట్టి, ఆప్రాంతాన్ని కాపాడుకుంటూ, పాము తలభాగాన్ని లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తాయి. అందుకే ఎంతటి విష సర్పాలైనా ముంగిస ముందు తోక ముడవక తప్పదు.పరిణామక్రమంలోని వైరుధ్యం ఈరెండు జీవుల మధ్యవైరం కేవలం పోరాటం వరకే పరిమితం కాదు. పరిణామ క్రమంలో కూడా అవి విభిన్నంగా పెరుగుతూ వచ్చాయి. పాములు కాలక్రమేణా తమనుతాము మరింత విషపూరితంగా మార్చుకుంటూ,బయోలాజికల్ మార్పులకు లోనవుతాయి. ముంగిసలు: పాముల విషానికి ప్రభావితం కాకుండా ఉండేలా నిలకడశక్తిని సాధిస్తూ పరిణామం చెందుతాయి.పాములతో ప్రతి పోరాటం నుంచి ముంగిసలు కొత్త జీవనపోరాటంనేర్చు కుంటాయి. అవి ఆత్మరక్షణ వల్లే పాములను అంత సులభంగా ఓడించగలుగు తున్నాయి. మనుగడ కోసం పోరాటం.ఈభీకర పోరాటానికి మూలం ఆత్మరక్షణ లేదా తననుతాను రక్షించుకోవడం అని పరిశోధకులు చెబుతున్నారు.పాము: తన విషగుణంపై ఆధారపడి, వేగంగా కాటు వేయడానికి ప్రయత్నిస్తుంది. ముంగిస: పామువేగాన్నిమించి తప్పించుకుంటూ, దాడిలో పైచేయి సాధించడానికి తీవ్రంగా పోరాడుతుంది. వేల, లక్షల ఏళ్లుగా కొనసాగుతున్న ఈశత్రుత్వంపై ఎన్నో కథనాలతో పరిశోధనలు జరిగాయి. ఈరెండు జీవులు పక ృతిలో మమేకమై జీవిస్తూనే, ఎప్పటికప్పుడు తమ పోరాట నైపుణ్యాన్ని పెంచుకొంటాయి. మనిషికి ఒక గొప్పపాఠాన్ని నేర్పుతున్నాయి అనడంలో సందేహం లేదు.

## కాలచక్రం విశిష్టత



మంత్రాలయం సెప్టెంబరు18 (నందిదినపత్రిక ప్రతినిధి) 1)60 సంవత్సరాలు ఒక సంవత్సర చక్రం(షష్టిపూర్తి) 2)4,32,000 సంవత్సరాలు కలియుగం. 3)8,64,000 సంవత్సరాలు ద్వాపరయుగం. 4)12,96,000 సంవత్సరాలు త్రేతాయుగం. 5)17,28,000 క ృతయుగం. మొత్తం 43,20,000 సంవత్సరాలు ఒక మహాయుగం. 6)71 మహాయుగాలు ఒక మన్వంతరం. 7) 14 మన్వంతరాలు ఒక కల్పం. 8)రెండు కల్పాలు బ్రహ్మకు ఒక రోజు. 9)2000 కల్పాలు శివునికి ఒక రోజు. 10) శివునికి 200 కల్పాలు ఆదిపరాశక్తికి ఒక కనురెప్పపాటు. (ఇదేకాలచక్రమహిమ)

# మహానంది క్షేత్రంలో ఈనెల 22 నుంచి కార్తీక మాసోత్సవాలు..



### కార్తీకమాసంలో భక్తులకు నిరంతర దర్శనాలు..
### ప్రతి కార్తీక సోమవారం ప్రదోషకాలంలో జలహారతి..
### నవంబర్ 18న లక్ష బిల్వార్చన, 19న లక్షకుంకుమార్చన శాంతి కళ్యాణోత్సవం
### ఈఓ నల్లకాల్వ శ్రీనివాస రెడ్డి..
### కార్తీక మాసంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి

మహానంది అక్టోబర్ 18 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22వ తేదీ నుండి నవంబర్ 20వ తేదీ వరకు కార్తీకమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ కార్తీక మాస ఉత్సవాలలో పాల్గొనే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.అందులో భాగంగా కార్తీకమాసంలో భక్తులకు ఉదయం 4:30 నిమిషాల నుండి రాత్రి 10:30 వరకు నిరంతర దర్శనాలు ఏర్పాటు చేశామన్నారు.భక్తుల వాహనాలు పార్కింగ్ చేసుకొనుటకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించి లైటింగ్ ఏర్పాట్లు చేశామన్నారు.క్యూలైన్లలో దర్శనాల కోసం వేచి ఉండే భక్తుల కోసం తెల్లవారుజామున 4:30 నుండి 8 గంటల వరకు పాలు,8 గంటల నుండి 12:30 వరకు ఉచిత ప్రసాద వితరణ, బిస్కెట్,త్రాగునీరు ఏర్పాట్లు చేశామన్నారు. క్షేత్రంలో ఆది సోమవారాలతో పాటు కార్తీక పౌర?మికి భక్తుల రద్దీ ద ృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు ప్రత్యేక శానిటేషన్ సిబ్బందిచే ఆలయ పరిసరాలు శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ మాసంలో ప్రతి సోమవారం సాయంత్రం గంగా జల హారతి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.భక్తుల కోసం ప్రతిరోజు మధ్యాహ్న 12:30 నిమిషాల నుండి 4 గంటలు వరకు పరిమితి లేకుండా ఉచిత నిత్యాన్న ప్రసాద వితరణ చేయబడును అన్నారు. ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు విశ్రాంతి తీసుకొనుటకు గాను పోచా విశ్రాంతి భవనం నిరంతరం అందుబాటులో ఉంటుంది అన్నారు.నవంబర్ 18వ తేదీ క్షేత్రంలో లక్ష బిల్వార్చన,19వ తేదీ లక్ష కుంకుమార్చన శాంతి కల్యాణము దాతలచే నిర్వహించబడును అన్నారు.మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం క్షేత్రానికి వచ్చే భక్తుల కు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు మరియు ప్రత్యేక సిబ్బందిచే క్షేత్రం అంతయు నిఘా ఏర్పాట్లు చేయబోతున్నామన్నారు. ఆది,సోమ, కార్తీక పౌర?మి,ప్రత్యేక పర్వదినాలలో అదనంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వై.మధు,ఆలయ పర్యవేక్షకులు నాగమల్లయ్య,మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వరుసగా బైకు కారు ఆటో ను ఢీకొన్న తుఫాన్ వాహనం.



బేతంచెర్ల అక్టోబర్ 18 ( నంది పత్రిక ). ఆర్ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనార్థం సూదుర ప్రాంతాలనుండి భక్తులు శుక్ర శని వారాలలో వస్తూంటారు. ఈ శనివారము నాడు శ్రీ మద్దులేటీ స్వామి దేవాలయం దగ్గర రోడ్ మార్గంలో ఒక తుఫాన్ వాహనం ఎదురుగా వస్తున్న ఆటో, కారు,మరియు బైకును ఢీ కొట్టడం జరిగింది. బైకు మీదున్న మహేంద్ర అను యువకుడుకు గాయాలు అయ్యాయి.ప్రమాదం జరిగిన ప్రాంతం ప్రజల, ప్రయాణికుల తో నిండి పోయింది. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

## ఆళ్లగడ్డలో ప్రవేట్ స్కూల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 18 నంది పత్రిక పట్టణంలోని అహోబిలం రోడ్డులో శనివారం సాయంత్రం నంద్యాల ప్రాంతీయ రవాణా శాఖ అధికారి రవి శంకర్ నాయక్ అకస్మికంగా ప్రైవేట్ స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ప్రవేట్ బస్సుల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇద్దరికీ అలాగే హెవీ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎవరైనా త్రాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ప్రాంతీయ రవాణా అధికారి రవి శంకర్ నాయక్ హెచ్చరించారు.

## మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలి




మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని ఎస్పీ మహేష్. బి.గితే అన్నారు. విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండి పట్టుదల, ప్రణాళికబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వీర్నపల్లి మండలం సీతారాంనాయక్ తండాలో నార్కోటిక్ ఎస్పీ భూక్య రాంరెడ్డి ఆధ్వర్యంలో ధూమనాయక్ భూక్య గారి సామాజిక సేవ ట్రస్ట్ వారు నిర్వహించిన 'మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల' పై అవగాహన సదస్సులో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్.బి.గితే మాట్లాడుతూ గంజాయి రహిత సమాజం కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. మత్తుకు బానిసగా మారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని అన్నారు. గర్జనపల్లి గ్రామానికి చెందిన నార్కోటిక్ ఎస్పీ భూక్య రాంరెడ్డి ధూమనాయక్ భూక్య సామాజిక సేవ ట్రస్ట్‌ను స్థాపించి మారుమూల గ్రామీణ ప్రాంతంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎస్పీ మహేష్. బి.గితే అన్నారు. కార్యక్రమంలో నార్కోటిక్ ఎస్పీ భూక్య రాంరెడ్డి, సంస్థ చైర్‌పర్సన్, వ్యవస్థాపకురాలు భూక్య విజయ, ప్రధాన కార్యదర్శి భూక్య రాంసాయికిరణ్ రామావత్, ఉపాధ్యక్షురాలు భూక్య నందిత రమావత్, ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మన్, ఎంఈవో శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రవి, ఉపాధ్యాయులు, తండాపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా బాణసంచా దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

సంగారెడ్డి జిల్లా, ఆందోల్ మండలం, సంగుపేట గ్రామ శివారులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. టపాసుల ప్యాకింగ్ పేపర్ల వ్యర్థాల్లో ప్రమాదవశాత్తు నిప్పురవ్వ పడటంతో మంటలు చెలరేగి ఈ దుర్ఘటన జరిగింది. కటకం వేణుగోపాల్ అండ్ సన్స్ హోల్‌సేల్ అండ్ రిటైల్ టపాసుల దుకాణంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గోదాం ఆవరణలో ఏర్పాటు చేసిన హోల్‌సేల్ అండ్ రిటైల్ దుకాణాలకు మంటలు వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటంతో పాటు దట్టమైన పొగలు అలుముకోవడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు

**జూదాన్ని ఉక్కుపాదంతో తొక్కాలి**

**నూజివీడు నియోజకవర్గంలో నేనుండగా జూదానికి తావులేదు**

**రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడుచీఫ్ బ్యూరో:అక్టోబరు 18:నంది పత్రిక** నూజివీడు నియోజక వర్గంలో నేనుండగా ఎలాంటి అసాంఘిక కార్యకలపాలు గాని జూదాలు గాని నిర్వహించినట్లు తెలిస్తే తగిన చర్యలు తప్పవని నూజివీడు నియోజకవర్గ పోలీస్ అధికారులను హెచ్చరించిన మంత్రి నియోజకవర్గములో జూదంపై పలు ఆరోపణలు ఫిర్యాదులు మంత్రివర్యుల ద ృష్టికి రావడంతో వర్చువల్లో నూజివీడు పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రిమాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం, వారి కుటుంబాల అభివ ృద్ధి ముఖ్యమని వారి కుటుంబాలు జూదాలకు అలవాటు పడి చెడు వ్యసనాలకు బానిసయ్యి జీవితం రోడ్డున పడుతుందని దాన్ని అరికట్టడంలో పోలీసు అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా చట్టపరమైన చర్యలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. జూదాలకు ప్రజా ప్రతినిధుల సిపార్సులు మరియు ఇతర ప్రలోభాలకు లొంగకుండా మీ విధి నిర్వహణ మీరు తప్పకుండా పాటించాలని అధికారులకు ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలోని పలు చోట్ల పేకాట ఇతర జూదాలకు అడ్డాగా ఉందని నా ద ృష్టికి వచ్చాయని మీరు ఏమి చేస్తున్నారని మీ విధి నిర్వహణలో మీరు కఠినంగా పాటించాలని హెచ్చరించారు.పలు చోట్ల దన ప్రలోభాలకు లొంగి అధికారులు జూదాలకు ప్రోత్స హిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయని ఇకపై అలా జగితే సహించేది లేదని మండిపడ్డ మంత్రి. ఈ విషయంలో నేను స్వయంగా సర్వే చేయించుకొని ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తానని అన్నారు. నూజివీడు నియోజకవర్గ ములో ఇక నుండి ఎలాంటి జూదాలు గాని ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుతున్నట్లు ఆరోపణలు వస్తే సహించనని హెచ్చరించారు. నియోజకవర్గములోని ప్రజల ఆరోగ్యం వారి కుటుంబ సంక్షేమం అభివ ృద్ధి సంతోషం స్వేఛ్ఛాజీవితమే ముక్యంగా నేను పని చేస్తున్నానని, వారి యోగ క్షేమాలకు ఎలాంటి బంగపాటు కలిగితే సహించేది లేదని చూసించిన మంత్రి వర్యులు. సమాజంలో నేటికి పోలీసు సిబ్బందిపై ఎంతో గౌరవం మర్యాద ఉందని అలాంటి మీరు అంకిత భావంతో పనిచేసి ఆరోగ్య పరమైన సుఖ వంతమైన సమ సమాజ స్థాపనకు క ృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పోలీసు అధికారులు పాల్గొన్నారు.




# స్వచ్ఛతతో స్వర్ణంధ్రా సాధిద్దాం



**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 18, నంది పత్రిక** పరిసరాలు శుభ్రంగా ఉంటే స్వఛ్ఛమైన గాలితో ఆరోప్రతినిధిగ్యం పదిలంగా ఉంటుందని, స్వఛతేతో స్వరా?oధ్ర సాధిద్దామని అహోబిలం ఆయుష్ వైద్యులు డాక్టర్ సుభద్రమ్మ తెలిపారు. శనివారం స్వఛ్ఛ ఆంధ్ర స్వర? ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం లో భాగంగా అహోబిలం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆరోగ్య విద్యా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా డాక్టర్ సుభద్రమ్మ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం పీల్చే గాలి ద్వారా స్వఛ్ఛమైన ఆరోగ్యాన్ని అనుభవించవచ్చని తెలిపారు. అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ -వెంకటరమణ మాట్లాడుతూ భవిష్యత్ లో భావితరాల వారి కి స్వఛ్ఛమైన ఆరోగ్యం పొందేటట్లు చేయడం మనందరి బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ముందుగా మనం నివసించే ఆవాసాలు, గృహాలలో దుమ్ము, ధూళి, చెత్త ఎక్కువ కాలం నిల్వ ఉండకుండా నెలలో రెండు, మూడు సార్లు శుభ్రం చేసుకోవాలని, ఇంటి ముందు ఉన్న మురుగు కాలువల నుండి దుర్గంద వాసన రాకుండా శుభ్రం చేసుకోవాలని అన్నారు. స్వఛ్ఛమైన ప్రాణ వాయువు పొందటానికి ఇంటి వరండాలో పూల మొక్కలు, ఇంటి బయట రెండు వైపుల చెట్లు నాటి పెంచడం వలన స్వఛ్ఛమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. స్వఛ్ఛమైన ప్రాణ వాయువు పీల్చడం వలన ఊపిరి తిత్తులు శుభ్రంగా ఉండి ఆరోగ్యంగా ఉండటం వలన సమాజం లో ప్రతి ఒక్కరు స్వఛ్ఛమైన ఆరోగ్యముతో ఉంటారని తద్వారా 2047 స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ - స్వర? ఆంధ్రప్రదేశ్ లక్ష్యాలు సాధించడం సాధ్యమ వుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుగుణ, స్టాఫ్ నర్స్ యశోద, ఫార్మసీ ఆఫీసర్ వాసవి, ఆరోగ్య కార్యకర్త లక్ష్మి కళ, సిబ్బంది రమణ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల "శ్రీ త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు..!





**-ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్.**

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 18.** స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు నాయి బ్రాహ్మణ మూలపురుషుడు శ్రీ ధన్వంతరి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి కర్నూలు జిల్లా నాయి బ్రాహ్మణ వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ విచ్చేశారు. శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, మల్లుగాళ్ల విజయలక్ష్మి వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందఠరేగా ధన్వంతరి స్వామికి అభిషేకం, అర్చనలు, హెూమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అన్ని రంగాల్లోనూ రాణించాలని, ప్రభుత్వం కూడా నాయి బ్రాహ్మణుల అభివ ృద్ధికి క ృషి చేస్తుందని తెలిపారు. ఆదరణ పథకం ద్వారా లోన్ కు అప్లై చేసుకున్న నాయి బ్రాహ్మణులకు బీసీ కార్పొరేషన్ తరపున కావలసిన కుర్చీ తదితర పరికరాలు అందజేస్తుందని, మరియు ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటు ఇస్తున్నారని, భజన మండలి, మరియు కళ్యాణకట్టలో నాయి బ్రాహ్మణ సోదరులకు 20 వేల నుంచి 25 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, చంద్రబాబు నాయుడు చొరువతొ తిరుపతి, శ్రీశైలం దేవస్థానంలో పాలకమండలి సభ్యులుగా నాయి బ్రాహ్మణులు ఉండాలని హక్కు కల్పించి జీవో ఇచ్చింది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమని ఈ సందఠరేగా గుర్తు చేశారు. అంతేకాకుండా ధన్వంతరి జయంతిని ప్రభుత్వం తరఫున నిర్వహించాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కు వినతి పత్రం అందజేశారని తెలిపారు.ఈ సందఠరేగా మల్లుగాళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ధన్వంతరి గురించి ఇప్పటితరంలో చాలా మందికి తెలియదని, ఈ ధన్వంతరి ప్రస్తావన మన ప్రాచీన గ్రంథాల్లో, ధార్మిక ప్రచారాల్లో, వ్యావహారిక కథలతో పాటు అనేక సందరాల్లో వినిపిస్తుంది. హిందూ మత విశ్వాసాల ప్రకారం, ధన్వంతరి అంటే ఆరోగ్య దేవత. సాగర మథనం తర్వాత ధన్వంతరి స్వామి ఒక చేతిలో అమ ృత భాండాన్ని, మరో చేతిలో శంఖాన్ని, ఇంకో చేతిలో చక్రాన్ని, ఇంకో చేతిలో జలౌకా ధరించి దర్శనమిచ్చినట్లు పురాణాలలో పేర్కొనబడిందన్నారు. పురాణాల ప్రకారం, దేవతలు, రాక్షసులు సాగర మథనం చేస్తున్నప్పుడు త్రయోదశి రోజున విష?వు ధన్వంతరి అవతారంలో అమ ృత కలశాన్ని పట్టుకుని కనిపించాడు. అదే రోజున ధన్వంతరి పుట్టినరోజుగా భావిస్తారు. అప్పటినుంచి ప్రతి ఏటా ధన్వంతరి జయంతి సందఠరేగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. జాతీయ ఆయుర్వేద దినోత్సవం పురస్కరించుకొని త్యాగరాజస్వామి దేవస్థానం నందు ఆయుష్ శాఖ నంద్యాల మరియు ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించి కీళ్లనొప్పులు, నడుము నొప్పులు, మెడ నొప్పి, గ్యాస్ ట్రబుల్ తదితర వ్యాధులకు ఉత్తముగా ఆయుర్వేద మందులను డా.యశోదర సీనియర్ మెడికల్ ఆఫీసర్, డా.సుబ్రహ్మణ్యం, నాగరాజు సిబ్బంది ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. అనంతరం నంద్యాల జిల్లాలో వైద్య రంగంలో పని చేయుచున్న ఆయుర్వేద, హెూమియోపతి వైద్యులకు మరియు వాయిద్యకారులకు మరియు వివిద రంగాలలో వుండి నాయిబ్రాహ్మణ అభివ ృద్ధికి క ృషిచేస్తున్న పెద్దలకు ఘనంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యం.సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బందువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.





# మహానంది పుణ్యక్షేత్రంలో వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం



**మహానంది అక్టోబర్ 18 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరునికి వైభవంగా ప్రదోషకాల నందీశ్వరాభిషేకం నిర్వహించారు.శనివారం ఆశ్వీయుజ బహుళ త్రయోదశి మహాప్రదోషం సందఠరేగా గరాలేయం ఎదురుగా కొలువైన నందీశ్వరునికి విశేష పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు,అర్చకులు ముందుగా నందీశ్వరునికి గణపతి పూజ,అందాంగ పూజ,వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో విశేష ద్రవ్యభిషేకం,అలంకార,హారతి పూజలు వైభవంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సుబ్బారెడ్డి,దేవస్థానం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహన

**ఆళ్లగడ్డప్రతినిధి అక్టోబర్ 18, నంది పత్రిక** ఈ నెల 11 వతేది నుండి 18 వతేది వరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవాలలో భాగంగా శనివారం ఆళ్లగడ్డ ప్రభుత్వ బాలికల పాఠశాల, కళాశాల, అంబేద్కర్ గురుకుల పాఠశాల, వైపిపిఎం పాఠశాల, కళాశాల లలో బాలికా దినోత్సవం సందఠరేగా బాల్యవివాహాలు, లింగ సమానత్వం, బాలల హక్కులు, ఎళీళీతు పరిశుభ్రత, రక్తహీనత మొదలగు వాటిపై అంగన్వాడీ సూపర్వైజర్ దస్తగిరమ్మ ఆధ్వర్యం లో అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం బాలికలకు వ్యాసరచన, ఎలక్ట్రిషన్ ఉపన్యాసాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ మధుశేఖర్, లెక్చరర్స్ పెద్దయ్య, భ్రమరాంబ, సిడిపిఓ ఉమామహేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే సమస్యలు పరిష్కరించాలి: మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 18. (నంది పత్రిక ):**నంద్యాల 38వ వార్డులో నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. వార్డు పర్యటనలో భాగంగా, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి, వాటి పరిష్కారానికి వేదికగా ఈ ప్రజా దర్బార్ నిర్వహించబడిందన్నారు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివిధ సమస్యలతో వచ్చిన స్థానికుల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు. విద్యుత్, పారిశుధ్యం, నీటి సరఫరా వంటి పలు రకాల సమస్యలను ప్రజలు మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ సందఠరేగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి, ఆయా శాఖల అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని, పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో 38 వార్డు టిడిపి తాటికొండ బుగ్గ రాముడు , మరాఠీ సూరి, మహేష్, గోవిందు నాయుడు , కామిని మల్లికార్జున, షేక్ మున్న , నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, పిడి వెంకట దాస్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, నంద్యాల లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు నందం బాబురావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు,



టీడీపీ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# లక్షల్లో అవినీతి ఆరోపణ...

# తనిఖీల్లో వేల్లతో సరిపెట్టారు





**కొండను తవ్వి ఎలుక ను పట్టినట్టు**
**నెట్టికల్ గ్రామంలో ఉపాధిలో ఏడాది**
**అవినీతి 4000 మాత్రమే అంటా**
**గతంలో పాత ఫీల్డ్ అసిస్టెంట్ పై**
**కలెక్టర్ కు ఫిర్యాదు**
**రికవరీ సొమ్ము అవినీతి కాదా?**
**లోతుగా విచారణ చేస్తే మరింత**
**అవినీతి సొమ్ము బయటపడొచ్చు**
**ముగిసిన మండల సామాజిక**
**తనిఖీ సమావేశం**

0ంతంత

**ఆదోని ప్రతినిధి,అక్టోబర్ 18, నంది న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకంలో లక్షలు కొల్లగొట్టారని గతంలో ఆయా గ్రామాలలోని ప్రజలు, ఉపాధి కూలీలు బహిరంగంగా విమర్శించిన సందరాలే ఎన్నో ఉన్నాయి. ఇప్పటికే గ్రామాల్లో సామాజిక తనిఖీ ఆడిట్ నిర్వహించి గ్రామ సభలు పూర్తి చేసిన తర్వాతనే మండల స్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహిస్తారు. ఈసారి గ్రామంలో ప్రజలు,కూలీలు పూర్తిగా పొలాల్లో నిమగ్నమైన సమయంలో ఆడిట్ నిర్వహించినట్లు ఆరోపణలు కూడా లేకపోలేదు.. ఇందులో భాగంగానే శనివారం స్థానిక ఉపాధి కార్యాలయ సమీపంలో సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఎంపీడీవో జనార్ధన్ అధ్యక్షతన కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశానికి డ్వామ పిడి వెంకట రమణయ్య, అడిషనల్ పిడి మాధవి లత, జరీనా బేగం, సుధాకర్, మల్లికార్జున, లోకేశ్వరి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మండలంలోని మొత్తం పని దినాలు, వేతనాలు తదితర వివరాలన్నీ కూడా తెలపడం జరిగింది. ఏడాది కాలం పాటు చేసిన ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్ జరగడంతో ఆదోని మండలంలో మొత్తం రికవరీ గా 1,29,025 రూపాయలను ఆడిట్ అధికారులు తనిఖీలో గుర్తించారు.రు 52,000 వేలు రికవరీ సొమ్ముగా చూపించారు. కానీ నియోజకవర్గం లో ఉన్న మొత్తం మండలంలోని గ్రామాలలో ఉపాధి హామీ పథకంలో లక్షల అవినీతి జరిగిందని, ఆయా గ్రామాలలోని ప్రజలు బహిరంగంగా ఆడిట్ అధికారులకు తెలిపినప్పటికీ, అవేమీ పట్టించుకోకుండా గతంలో చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ల అవినీతిలో భాగమయ్యారని తెలుస్తుంది. ఆడిట్ చేసే సమయంలో పూర్తిస్థాయిలో ఇంటింటికి వెళ్లి చేయాల్సి ఉండగా అవేం పట్టించుకోకుండా, పనులను గుర్తించకుండా ఉన్నచోటే రికవరీలు రాశారని ఆరోపణలు ఉన్నాయి. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు వారి వ్యవహారం కనిపిస్తుంది. ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో ఏడాది ఉపాధి హామీ పథకంలో కేవలం 4232 వేలు రూపాయలు మాత్రమే రికవరీ చేసినట్లు అధికారులు ఇచ్చిన రికార్డులు చెబుతున్నాయి. అదేవిధంగా కొన్ని గ్రామాల్లో అయితే రికవరీ నిల్ చూపించడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయని చెప్పవచ్చు. ఉపాధి పథకంలో అందిన కాటికి దోచుకుని లక్షలు వెనక వేసుకున్న వారిని వదిలేసి ఏదో తూ తూ మంత్రంగా తనిఖీలు చేపట్టినట్లు లెక్కలు చూపిస్తున్నారు. అదేవిధంగా గ్రామాలలోని ఉపాధి పనులు నిర్వహించే సమయంలో ఆడిట్ నిర్వహిస్తే పూర్తి స్థాయిలో వివరాలతో పాటు ఆధారాలు కూడా లభిస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో నెట్టేకల్ గ్రామంలో పాత ఫీల్డ్ అసిస్టెంట్ పై జిల్లా కలెక్టర్కు సైతం ఫిర్యాదు చేస్తే ఆయనపై అప్పట్లో ఉపాధి అధికారులు ఆధ్వర్యంలో సైతం విచారణ చేసినట్లు తెలుస్తుంది. అప్పట్లో అధికారం ఉన్నందుకు ఆ వ్యక్తి మండల స్థాయి అధికారి సొంత బంధువులను మధ్యలో పెట్టి ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా చూసుకున్నాడు. ప్రభుత్వం మారినప్పటికీ ఆకలి కొన్న సింహానికి ఏదైనా ఆహారమే అన్నట్టు ఉద్యోగం పోయిన అలాగే ఆహారం కోసం వెతుకుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు రికవరీ సొమ్ము అవినీతి కాదా? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రూపాయి అయినా ప్రజల సొమ్ము ప్రజలకే చెందే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.ఒకే గ్రామంలో పరిస్థితి ఈ విధంగా ఉంటే ఇక మండలంలో అన్ని గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది. జిల్లా ఉన్నతాధికారులు లోతుగా విచారణ చేసి నిజా నిజాలు తెలిస్తే మరింత అవినీతి సొమ్ము బయటపడుతుందని నియోజక వర్గంలో ఉన్న ప్రజలు భావిస్తున్నారు. ఆడిట్ తమ గ్రామంలో పూర్తిస్థాయిలో జరగలేదని ఎవరైనా ఫిర్యాదు చేసిన అధికారులు వాటిపై చర్యలు తీసుకుంటారో లేక శర మామూలే అని వదిలివేస్తారో తెలియదు.ఏది ఏమైనా ఇంతటితో అధికారులు ముగిస్తారో లేక మరల విచారణకు ఆదేశిస్తారో వేచి చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






## బంద్ విజయవంతం.. అన్ని పార్టీల మద్దతు



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 ( నంది పత్రిక)** 42 శాతం బీసీల రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం జిల్లాలో బంద్ విజయవంతమైంది. జిల్లావ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు జాతీయ రహదారిపై చేరుకుని నిరసన కార్యక్రమాలను చేపట్టారు. వ్యాపార సంస్థల యజమానులు స్వఛరేదంగా మద్దతు పలుకు వ్యాపార సంస్థలను మూసివేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు. వరంగల్ జిల్లా కేంద్రం నుండి ములుగు వైపు ఆర్టీసీ బస్సుల రాక నిలిచిపోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించారు. శనివారం ఉదయం 10 గంటల అనంతరం ప్రైవేటు వాహనాలు సైతం నిలిచిపోయాయి. వివిధ పార్టీల నాయకులు ర్యాలీ నిర్వహిస్తూ ఇప్పటికైనా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందరరేగా ఇవాల్టి అవాంఛనీయ సంఘటన జరగకుండా ములుగు సిఐ సురేష్ ఆధ్వర్యంలోని పోలీసులు జాతీయ రహదారిపై తిరుగుతూ పరిస్థితులను అంచనా వేశారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బంద్ విజయవంతమైంది.

## ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో స్వఛ్ఆంధ్ర స్వర?

## ఆంధ్ర కార్యక్రమం లో ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్



**దువ్వూరు అక్టోబర్ 18 నంది పత్రిక** దువ్వూరు ఎంపీడీఓ ఆఫీస్ ఆవరణంలో స్వఛ్ఆంధ్ర – స్వర? ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మరియు కడప జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ శ్రీధర్ చెరుకూరి .. ఈ సందర్భంగా మండల అధికారులు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికినారు. అనంతరం స్వఛ్ఆంధ్ర – స్వర? ఆంధ్ర కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ ఆఫీస్ నుండి దువ్వూరు పట్టణం మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చెయ్యటం జరిగింది. ఒక చెట్టు – ఒక జీవితం అనే నినాదంతో పచ్చదనం, పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకి మరియు విద్యార్థులకు వివరించటం జరిగింది.



# దీపావళి సంబరాలు సురక్షితంగా జరుపుకోండి

**పోరుమామిళ్ల పోలీసుల కీలక సూచనలు**

**పోరుమామిళ్ల అక్టోబర్ 18 (నంది పత్రిక ):** దీపావళి పండుగ సందరరేగా ప్రజల భద్రత కోసం పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందరరేగా సర్కిల్ పోలీస్ అధికారులు పటాకులు విక్రయించే వ్యాపారులు మరియు వినియోగదారులు తప్పనిసరిగా భద్రతా సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతి ఉన్న వారు మాత్రమే టపాసుల స్టాళ్లు లేదా దుకాణాలు ఏర్పాటు చేయాలనీ, లైసెన్స్ లేకుండా టపాకాయలు అమ్మితే కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. అధికారులు నిర?యించిన ప్రదేశాల్లోనే స్టాళు ్ల ఏర్పాటు చేయాలని, నివాస ప్రాంతాలు లేదా ఇళ్ల వద్ద అమ్మకాలు నిషేధమని తెలిపారు. అలాగే అధికారిక లైసెన్స్ కలిగిన తయారీదారుల నుంచే పటాకులు కొనుగోలు చేసి విక్రయించాలని, నాణ్యత లేని లేదా నకిలీ పటాకులు అమ్మరాదని సూచించారు. వ్యాపారులు తమ స్టాళ్ల వద్ద ఫైర్



ఎక్స్టింగ్విషర్లు, నీటి బకెట్లు, ఇసుక బస్తాలు తప్పనిసరిగా ఉంచాలని, దుకాణం వద్ద పొగ త్రాగడం లేదా అగ్ని వెలిగించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. పటాకుల ప్యాకెట్లపై తయారీదారు పేరు, ధర, భద్రతా సూచనలు స్పష్టంగా ఉండాలని, చిన్న పిల్లలతో పనులు చేయించరాదని తెలిపారు. వినియోగదారులు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల నుంచే పటాకులు కొనుగోలు చేయాలని, చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని సూచించారు. కాల్చే సమయంలో నీటి బకెట్ లేదా ఇసుక దగ్గర ఉంచుకోవాలని, నైలాన్ వస్త్రాలు కాకుండా కాటన్ బట్టలు ధరించాలని తెలిపారు. రోడ్లపై లేదా జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో పటాకులు కాల్చకూడదని, జంతువులు, ఆసుపత్రులు, పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో టపాసులు కాల్చకుండా ప్రత్యేక జాగ్రత్త వహించాలని అధికారులు హెచ్చరించారు. దీపావళి పండుగ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని పోరుమామిళ్ల సర్కిల్ పోలీసులు ప్రజలకు సూచించారు.

## ఆటో పల్టీ కూలీలకు గాయాలు

### కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని రిలయన్స్ పెట్రోల్ పంపు వద్ద ఆటో పల్టీ...



**ప్రొద్దుటూరు అక్టోబర్ 18 నంది పత్రిక** ప్రమాద ఘటన గమనించి క్షతగాత్రులను తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆటో లో ప్రయాణిస్తున్న సూపర్ బజార్ వీధికి చెందిన 10 మంది కూలీలుడివైడర్ పై ఆటో ఎక్కడంతో పల్టీ కొట్టిన ఆటోఇద్దరు మహిళలకు స్వల్ప గాయాలు శాంతమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలు... తలకు దెబ్బలు తగలటంతో పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి



## పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం నిర్వహించే గ్రామములోనే నివాసం ఉండాలి

### ఎన్ హెచ్ ఆర్ సి. ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18( నంది పత్రిక)** 1994 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో పనిచేస్తున్నటువంటి పంచాయతీ కార్యదర్శులు అదే గ్రామంలో నివాసం ఉంటూ ప్రభుత్వ ఆస్తులు ఎటువంటి ఆక్రమణలకు గురి అవకుండా కాపాడాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టేం రాజు అన్నారు. ఏ పంచాయతీ కార్యదర్శి కూడా తను పని చేస్తున్నటువంటి గ్రామంలో ఉండకపోవడమే కాకుండా ప్రభుత్వ ఆస్తుల కి ఎటువంటి రక్షణ కూడా కల్పించడం లేదు, ప్రభుత్వ స్థలాలలో బోర్డులు పెట్టాలనీ, ప్రజల ఆస్తులను కాపాడాలని, తక్షణం పట్టణాల్లో కూడా సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రజాధనం ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్క పౌరులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజల పన్నుల సొమ్ము జీతాలుగా తీసుకొని మౌనం వహిస్తున్న అవినీతి అధికారులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, రాము, కోమల, ఎనబోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లు పై నిర్లక్ష్యం

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 ( నంది పత్రిక)** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బిసి రిజర్వేషన్లు అమలు చేయడం లో కేంద్ర ప్రభుత్వం విఫలమై, ఈరోజు బిసిలు తలపెట్టిన బందులో పాల్గోనడం చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అరిచి నట్లు ఉంటుంది కనుక చిత్త శుద్ధి తో రిజర్వేషన్ లు సాదించుకునే వరకూపోరాటాలు కొనససాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవిందర్ గారు అన్ని పార్టీలకు సూచించారు, అలాగే సుప్రీం కోర్టు కూడా తమిళనాడు రాష్ట్రం లో జరుగుచున్న రిజర్వేషన్ల వలెనే ఆలోచన చేయాలని కోరారు ఈరోజు జరిగిన బందు కార్యక్రమం లో పాల్గొన్న వారు బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రాజు, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు, మహజన సంఘర్షణ సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ములుగు జిల్లా వ్యాప్తంగా బి సి బంద్ విజయవంతం.







**ములుగు జిల్లా బ్యూరో , అక్టోబర్ 18 ( నంది పత్రిక ):** ములుగు జిల్లావ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలతో బీసీ రిజర్వేషన్ బంద్ ప్రశాంతంగా ముగిసింది.

ములుగు టౌన్ లో కాంగ్రెస్, బిజెపి పోటాపోటీ నినాదాలు చేసుకున్నారు. ఒకవైపు కాంగ్రెస్ కార్యకర్తలు "మోడీ డౌన్ డౌన్ అనగా", మరోవైపు బిజెపి కార్యకర్తలు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దొంగల రాజ్యం దోపిడి రాజ్యం" అంటూ ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకోవడం జరిగింది.కాంగ్రెస్ నాయకుడు చింత నిప్పుల బిక్షపతి మాట్లాడుతూ, బిజెపి నాయకులు రాష్ట్రంలో సై- కేంద్రంలో నై అంటూ ద్వంద వైఖరిని అవలంబిస్తున్నారని అన్నారు.ఏటూర్ నాగారంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే, రిజర్వేషన్ విషయానికొస్తే అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది అని అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల కొరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంధు ను ప్రకటించగా అట్టి బంధు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న విచ్చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ వాటా కల్పిస్తూ తీసుకున్న నిర?యానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు. బీసీలకు జనాభా ప్రకారం సమాన వాటా దక్కాలి అనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, వెంటనే కేంద్ర ప్రభుత్వం గవర్నర్ దగ్గర ఉన్న బిల్లును వెంటనే ఆమోదించి బీసీలకు స్వఛ్ఛ న్యాయం చేయాలని కోరారు.ములుగు టౌన్ లో బీసీ జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ , జిల్లాలో అన్ని మండల , గ్రామాల్లో రాజకీయ , వివిధ కుల సంఘాల నాయకులు , అందరూకూడా ఒకరికి ఒకరు మద్దతు ఇచ్చుకొని స్వఛ్ఛరేదంగా బిసి బంద్ కు సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ రిజర్వేషన్ 42 శాతానికి సాధించుకునే అంతవరకు ఇలానే సహకరించాలని అందరికీ ధన్యవాదాలు తెలిపారు







## వెంకటాపురం ఏజెన్సీలో బీసీ బంద్ సంపూర్ణం .



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 ( నంది పత్రిక)** ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాలలో బీసీ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో బంద్ సంపూర?ంగా జరిగింది. వర్తక వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, పాఠశాలలు, కళాశాలలు, ఆయిల్ బంకులు ఇతర వ్యాపార సంస్థలు మూసి వేశారు. వ్యాపారులు సైతం బందుకు సంపూర? మద్దతు ప్రకటించడంతో బంద్ విజయవంతంగా జరిగింది..అన్ని బీసీ సంఘాలు, అనుబంధ సంఘాలు, రాజకీయ పార్టీలు బంద్ కు సంపూర? మద్దతు తో శనివారం వేకువజామునుండే ప్రధాన రహదారిపై బందును సమీక్షిస్తూ, బీ.సీల ఐక్యత చాటుకుందాం, హక్కులు సాధించుకుందాం, అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, అంబేద్కర్ సెంటర్ లో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఇసుక లారీలు, అన్ని రకాల వాహనాలను నిలిపివేశారు. ఎటువంటి గొడవలు అల్లర్లు జరగకుండా వెంకటాపురం ఎస్.ఐ కొప్పుల తిరుపతిరావు, శిక్షణ ఎస్ఐలు, సిబ్బంది శాంతి భద్రతలను పర్యవేక్షించారు. బంద్ సందఠరేగా రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు ప్రయాణికుల వాహనాలు సైతం నిలిచిపోయాయి. బ్యాంకులు సైతం మూసివేశారు.

# అర్ధరాత్రి పంట దున్నివేత

## పంట నష్టంతో రైతు తీవ్ర నిరాశ నిస్పృహ



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 ( నంది పత్రిక )** ములుగు జిల్లా వెంకటాపూర్ (రామప్ప) మండలం లక్ష్మీ దేవి పేటలో కి గ్రామానికి చెందిన పొలం యజమాని కారుపోతుల యాదగిరికు చెందిన పంట పొలాన్ని అర్ధరాత్రి సమయంలో ఇదే గ్రామనికి చెందిన తండ శ్రీనివాస్ అక్రమంగా దున్నేశాడు.సమాచారం తెలుసుకున్న యజమాని గ్రామంలో ఆరా తీయగా , ఈ ఘటనలో తండ శ్రీనివాస్ అనే వ్యక్తి పాల్గొన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. పంట చేతికొచ్చే దశలో ఉండటంతో యాదగిరికి భారీ నష్టం వాటిల్లింది.రైతు కుటుంబం ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు, వ్యవసాయ అధికారులు, పోలీసులనుకోరారు. వివరాలుతెలుసుకున్న వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# ములుగు జిల్లా కేంద్రంలో రిజర్వేషన్ల కొరకు బీసీ జేఏసీ బంధు విజయవంతం



**స్వచ్ఛందంగా బీసీ రిజర్వేషన్ కొరకు బంధు చేసిన విద్యాసంస్థలు, వర్తక వ్యాపార సంఘాలు...**

**కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో బంధు విజయవంతం...**

**బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి...**

**తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎంపీలు స్వచ్ఛందంగా ఎంపీ పదవికి రాజీనామా చేయాలి...**

**బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలి...**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్,**

**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 18 ( నంది పత్రిక )** ములుగు జిల్లా కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల కొరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బంధును ప్రకటించగా అట్టి బంధు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ విచ్చేసి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ వాటా కల్పిస్తూ తీసుకున్న నిర?యానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలి అనేది కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని, వెంటనే కేంద్ర ప్రభుత్వం గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును వెంటనే ఆమోదించి బీసీలకు సత్వర న్యాయం చేయాలని కోరారు.ఈ సందఠముగా వంగ రవి యాదవ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం సమాన వాటా దక్కాలని, రాజకీయంగా బీసీలు కూడా ఎదగాలని, బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ కల్పిస్తూ ఎన్నికలకు వెళ్ళాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కమిషన్ ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి బీసీలు రాజకీయంగా ఎదగడం ఓర్చుకోలేక గవర్నర్ దగ్గర బీసీ రిజర్వేషన్ బిల్లును పెండింగ్లో పెడుతున్నారని వాపోయారు. వెంటనే గవర్నర్ దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లును చేయించాల్సింది కేంద్ర ప్రభుత్వం ఎందుకు అలసట ప్రదర్శిస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ ప్రధానిని ఇచ్చిన అని జబ్బలు చరచుకునే బీజేపీ పార్టీ ఇవ్వాళ బీసీలకు మాత్రం సమాన వాటా అందకుండా కుట్రలు పన్నుతుందని, అందుకే బీసీ జేఏసీ సంఘాల తరుపున కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నాం అని, వెంటనే తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఎంపీలు తమ నిరసన ఎంపీ పదవి రాజీనామా ద్వారా తెలియజేయాలని, కేంద్రం దిగివచ్చే వరకు పోరాటాలు చేస్తాం అని, బీసీలకు ఖచ్చితంగా సమాన వాటా దక్కేదాక మా పోరాటం ఆగదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి, కిసాన్ కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొడాల ఓంప్రకాష్, జిల్లా అధికార ప్రతినిధి ముసినపెల్లి కుమార్ గౌడ్, ములుగు జెడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, జిల్లా అధికార ప్రతినిధి ఎండి. అహ్మద్ పాషా, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు, బీసీ కుల సంఘాలు, బీసీ సకల జనులు అందరూ పాల్గొన్నారు.



## భారత్-పాక్ సరిహద్దుల్లో బండి సంజయ్ పర్యటన.. పంజాబ్ వరద బాధితులకు హామీ



పంజాబ్ రాష్ట్రంలో వరదల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ప్రాంతాల్లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పర్యటించారు. పాకిస్థాన్ సరిహద్దుల్లోని గురుదాస్‌పూర్ జిల్లా నంగ్లీతో పాటు పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. పంజాబ్‌లో భారీ వర్షాలు, వరదల కారణంగా 2 వేలకు పైగా గ్రామాలు నీట మునిగాయి. దాదాపు నాలుగు లక్షల మందికి పైగా ప్రజలు నష్టపోయారు. బీఎస్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.వరదల వలన తీవ్రంగా నష్టపోయిన గురుదాస్‌పూర్ జిల్లాలో పర్యటించిన అనంతరం బండి సంజయ్ ఈ విషయమై 'ఎక్స్' వేదికగా స్పందించారు. నాంగ్లీతో పాటు సమీపంలోని సరిహద్దు గ్రామాల ప్రజలను కలుసుకుని, రైతులను పరామర్శించినట్లు తెలిపారు."కేంద్ర ప్రభుత్వం నుంచి మీరు వచ్చారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎవరూ మమ్మల్ని పరామర్శించడానికి రాలేదు" అని స్థానిక రైతులు తనతో మొరపెట్టుకున్నారని బండి సంజయ్ వెల్లడించారు.అక్కడి రైతుల ఆవేదనలో నిజం ఉందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ సరిహద్దుల్లో పరిస్థితిని పరిశీలించామని, విధి నిర్వహణ బాధ్యతాయుతమైనది అని పేర్కొన్నారు. ప్రక ృతి కోపం గురుదాస్‌పూర్‌ను దెబ్బతీసిందని బండి సంజయ్ పేర్కొన్నారు. వరదల కారణంగా ఇళ్లు దాదాపు 20 అడుగుల లోతు మునిగాయని, వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యారని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ వరదల వలన పాకిస్థాన్ పోస్టులు ధ్వంసమయ్యాయని, కానీ మన సైన్యం వరద బాధితులకు రక్షణగా నిలిచిందని కొనియాడారు. పంజాబ్ ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.మోదీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, తాను భరోసా ఇచ్చేందుకే ఇక్కడకు వచ్చానని బండి సంజయ్ అన్నారు. ఒక నెల రేషన్ బియ్యం, పప్పు, నూనె, మసాలా దినుసులతో కూడిన మోదీ రేషన్ కిట్‌లను కేంద్ర సహాయ మంత్రి బాధితులకు అందజేశారు. ఇది కేవలం సామగ్రి కాదని, నరేంద్ర మోదీ సందేశాన్ని ఇలా తీసుకు వచ్చానని పేర్కొన్నారు. "నేను పంజాబ్ ప్రజలను మరిచిపోలేదు" అని మోదీ ఇచ్చిన సందేశం ఇలా అందించానని అన్నారు. ఇక్కడకు తాను మంత్రిగా రాలేదని, సోదరుడిగా వచ్చానని బాధితులతో బండి సంజయ్ అన్నారు. పంజాబ్ రైతుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పంజాబ్ వరదల నేపథ్యంలో కేంద్రం రూ. 16,000 కోట్ల నిధులను విడుదల చేసిందని, రాష్ట్రం వద్ద రూ. 12,000 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని గుర్తు చేశారు. ఇళ్లు కోల్పోయిన వారికి పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. పంజాబ్, ఢిల్లీ ప్రజలకు ఒకటి చెబుతున్నాను, మోదీ, అమిత్ షా మీకు అండగా ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం.. మంచిర్యాలకు చెందిన తల్లీకూతురు దుర్మరణం




అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాలకు చెందిన తల్లీకూతుళు దుర్మరణం చెందారు. పుట్టినరోజు వేడుకలకు హాజరై తిరిగి వస్తుండగా టిప్పర్ ఢీకొనడంతో తల్లి రమాదేవి, కుమార్తె తేజస్వి అక్కడికక్కడే మ ృతి చెందారు. మంచిర్యాల పట్టణానికి చెందిన విశ్రాంత సింగరేణి కార్మికుడు విఘ్నేశ్ కు స్రవంతి, తేజస్వి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలు జరిగి అమెరికాలో స్థిరపడ్డారు. తేజస్వి గృహప్రవేశం కోసం గత నెల 18న విఘ్నేశ్ తన భార్య రమాదేవితో కలిసి అమెరికా వెళ్లారు. శుక్రవారం పెద్ద కుమార్తె కుమారుడు నిశాంత్ పుట్టినరోజు కావడంతో విఘ్నేశ్, రమాదేవి, తేజస్వి కారులో స్రవంతి ఇంటికి వెళ్లారు. శనివారం వారు తిరుగు ప్రయాణమయ్యారు. దురద ృష్టవశాత్తూ వారి కారును ఒక టిప్పర్ ఢీకొనడంతో రమాదేవి, తేజస్వి మ ృతి చెందగా, ఇతర కుటుంబ సభ్యులకు గాయాలయ్యాయి.

## వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ చేసిన సీపీఎం కౌన్సిలర్

కేరళలో అత్యంత దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ప్రజలకు రక్షణగా, ఆదర్శంగా నిలవాల్సిన ఓ ప్రజాప్రతినిధే దొంగగా మారాడు. ఒంటరిగా ఉన్న 77 ఏళ్ల వృద్ధురాలి మెడలోంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన కేసులో అధికార సీపీఎం పార్టీకి చెందిన సిట్టింగ్ కౌన్సిలర్‌ను పోలీసులు అరెస్ట్ చేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. కన్నూర్ జిల్లా కూతుపరంబ మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు కౌన్సిలర్‌గా పి.పి. రాజేష్ పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం, జానకి అనే 77 ఏళ్ల వృద్ధురాలు తన ఇంట్లో ఒంటరిగా వంటగదిలో పని చేసుకుంటున్నారు. ఇంటి ముందు తలుపు తెరిచి ఉండటాన్ని గమనించిన ఓ వ్యక్తి హెల్మెట్ ధరించి అకస్మాత్తుగా లోపలికి ప్రవేశించాడు. ఆమె తేరుకునేలోపే మెడలోని ఒక సవర బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యాడు. బాధితురాలి కేకలతో చుట్టుపక్కల వారు వచ్చేసరికే దొంగ పారిపోయాడు. నిందితుడు హెల్మెట్ ధరించి ఉండటంతో అతడిని ఎవరూ గుర్తుపట్టలేకపోయారు. రంగంలోకి దిగిన పోలీసులు, సమీపంలోని ఇళ్లు, దుకాణాల వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజీని క్షుణ?ంగా పరిశీలించారు. ఫుటేజీలో కనిపించిన వాహనం ఆధారంగా దర్యాప్తు చేయగా, ఈ నేరానికి పాల్పడింది స్థానిక కౌన్సిలర్ రాజేష్ అని తేలడంతో పోలీసులు సైతం విస్తుపోయారు. రెండు రోజుల పాటు విచారణ జరిపిన అనంతరం శనివారం రాజేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో అతను తన నేరాన్ని అంగీకరించినట్లు తెలిసింది.

## సీఎం చంద్రబాబు ప్రకటనపై ఉద్యోగ సంఘాలు ఏమన్నాయంటే...!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు, పోలీసు సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభవార్త అందించారు. పెండింగ్‌లో ఉన్న ఒక బకాయి కరువు భత్యం (డీఏ) మంజూరు చేస్తున్నట్లు, పోలీసులకు ఈఎల్ (%ఙఖతీఅవస ాఙఖజవ%) సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం చేసిన ప్రకటనపై రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలు ముక్తకంఠంతో హర్షం వ్యక్తం చేశాయి. ప్రభుత్వ సానుకూల నిర?యాన్ని స్వాగతిస్తూ, ముఖ్యమంత్రికి, మంత్రివర్గ ఉప సంఘానికి క ృతజ్ఞతలు తెలిపాయి. ఉద్యోగ సంఘాలకు సీఎం చంద్రబాబు తీపి కబురు అందించడం తెలిసిందే. ఉద్యోగులకు 1 డీఏ పెంపు, పోలీసులకు ఈఎల్ ప్రకటించారు. దీనిపై ఉద్యోగ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు., ఏపీ ఎన్జీవో నేత విద్యాసాగర్ స్పందిస్తూ... ముఖ్యమంత్రి ప్రకటనను స్వాగతిస్తున్నామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలంగా ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగులకు, పోలీసులకు సీఎం శుభవార్త చెప్పారని కొనియాడారు. ఒక్కో సమస్యను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని విద్యాసాగర్ పేర్కొన్నారు. ఈ సందఠరేగా సీఎం చంద్రబాబు, మంత్రి వర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని వెల్లడించారు. ఏపీజేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పందిస్తూ... ఉద్యోగులకు ఏదో ఒకటి చేయాలని ప్రభుత్వం చొరవచూపిందని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రితో ఉద్యోగ సంఘాలు కూర్చున్న దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉద్యోగులతో గత ముఖ్యమంత్రి చర్చించలేదని తెలిపారు. మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్స్ గొప్ప వెసులుబాటు అని బొప్పరాజు అభివరి?ంచారు. యూటీఎఫ్ అధ్యక్షుడు కూడా దీనిపై హర్షం వెలిబుచ్చారు. ఉపాధ్యాయులకు ఊరటనిచ్చేలా సీఎం నిర?యాలు తీసుకున్నారని కొనియాడారు. మిగిలిన సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని ఆశిస్తున్నామని తెలిపారు.

# జనార్ధనరావు జోగిబలమైన మద్యం బంధం!

**ఒక్కొక్కటిగా బయటపడుతున్న ఆధారాలు**

**ఇద్దరూ దర్జాగా కూర్చున్న ఫొటోలు వైరల్**

**రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం**

**తయారు చేసినట్లు ఇప్పటికే అద్దేపల్లి వీడియో**

**వాట్సాప్ చాటింగ్ వివరాలూ బయటకు**

**మాజీ మంత్రి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు**

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధనరావు, వైసీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ మధ్య బలమైన బంధమే ఉంది..! ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, సీఎం చంద్రబాబు కావాలని తనను ఇరికిస్తున్నారని జోగి రమేశ్ చెబుతున్నా.. మరోవైపు జనార్ధనరావుతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నట్టుగా ఆధారాలు రోజుకొకటి బయటకు వస్తూనే ఉన్నాయి. ఓ కార్యక్రమంలో జోగి రమేశ్, జనార్ధనరావు పక్కపక్కనే దర్జాగా కూర్చుని ఉన్న ఫొటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'జనార్ధనరావు, నేను ఒకే వీధిలో ఉండటం వల్ల పరిచయాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని నకిలీ మద్యం కేసులో నన్ను చేరుస్తున్నారు' అని కొద్ది రోజుల కిందట జోగి రమేశ్ పలు సందరాల్లో చెప్పారు. జనార్ధనరావు వీడియో విడుదల చేసిన తర్వాత ఆయనలో కలవరం మొదలైంది. తనకేం సంబంధం లేదన్నట్టు జగన్ మీడియా ముందు హడావుడి చేశారు.



అయితే జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారు చేసినట్టు వీడియో ద్వారా అద్దేపల్లి జనార్ధనరావు వెల్లడించాడు. ఆ తర్వాత జోగి రమేశ్‌తో వాట్సాప్ ద్వారా జనార్ధనరావు చేసిన చాటింగ్ వివరాలు బయటపడ్డాయి. ఇప్పుడు జోగి రమేశ్ పక్కనే జనార్ధనరావు కూర్చుని ఉన్న ఫొటోలు బయటకొచ్చాయి. ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి జోగి నానా తంటాలు పడుతుంటే.. జనార్ధనరావుతో ఉన్న నాటి బంధాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

**దీపావళి తర్వాత జోగిపై ఫోకస్** నకిలీ మద్యం కేసులో ఇప్పటికే సుమారుగా 12 మందిని అరెస్ట్ చేశారు. వారంతా వివిధ జైళ్లలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ముఖ్యంగా అద్దేపల్లి జనార్ధనరావు, జగన్‌మోహనరావును విచారించడానికి 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈ నెల 22న తీర్పు రాబోతుంది. తనను జోగి రమేశ్ మోసం చేశారని ఇప్పటికే జనార్ధనరావు వీడియోలో స్పష్టం చేశారు. పోలీసు విచారణలో జోగి రమేశ్‌కు సంబంధించి జనార్ధనరావు చాలా తక్కువ విషయాలను వెల్లడించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మిగిలిన విషయాలను కస్టడీలో రాబట్టడానికి ఎక్సైజ్ పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ దశలోనే నకిలీ మద్యం తయారీపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది.

ఇప్పటికే ఈ కేసులో జోగి రమేశ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. జనార్ధనరావు త్వరలో వెల్లడించే వివరాలతో మరింత ఉచ్చు బిగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన తర్వాత జోగి రమేశ్ రెండుమూడు రోజులు మాత్రమే జనబాహుళ్యంలో కనిపించారు. ఆ తర్వాత ఆయన ఎక్కడా మీడియా ముందుకు కాని, కార్యకర్తల ముందుకు కాని రాలేదు. జోగి అజ్ఞాతంలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. జనార్ధనరావుతో జోగికి ఉన్న బంధాలకు సంబంధించి బయటపడుతున్న ఆధారాలు ఆయనలో కలవరాన్ని రేకెత్తిస్తున్నాయి.

# మారీచ కుట్రలు

విశాఖపట్నం సమీపంలో 1.36 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ సంస్థ ద్వారా ఏఐ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. దేశ చరిత్రలోనే ఇది అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని కేంద్రం ప్రకటించింది. మన దేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుసకొడుతున్న వేళ ఆ దేశానికి చెందిన గూగుల్ సంస్థ ఈ నిర?యం తీసుకోవడం గమనార్హం. అతి పెద్ద డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖకు పెట్టుబడుల వరద ప్రవహిస్తుందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇదొక మైలురాయి. భారీ పెట్టుబడి సాధించినందుకు 'ఆహా' అని మురిసిపోవాలి. అయితే పునాదులు కూడా దాటని వైద్య కళాశాలల నిర్మాణాలను చూసి 'ఆహా' అని ఆశ్చర్యపోవాలని చెప్పుకొన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అండ్ కో మాత్రం విషం కక్కడం మొదలుపెట్టారు. గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని ఏడుపులు లంకించుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పర్యటనలకు వెళ్లినప్పుడు పచ్చని చెట్లను నరికేసినా పర్యావరణం గురించి ఒక్క నోరు కూడా పెగల్లేదు. ఇంతటితో ఆగకుండా ప్రతిపాదిత డేటా సెంటర్‌ను తక్కువ చేసి మాట్లాడే ప్రయత్నాలు మొదలయ్యాయి. డేటా సెంటర్ అంటే సాదా సీదా గోడౌన్ లాంటిది అని, కంప్యూటర్లను లోపల పెట్టి బయటి నుంచి తాళాలు వేస్తారని వెకిలి మాటలు మాట్లాడుతున్నారు. జగన్ అండ్ కోలో ఇంత మనోవికారం ఎందుకు ఏర్పడిందో అంతుపట్టదు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారే అయితే తాము అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబును మించి పెట్టుబడులు సాధిస్తామని చెప్పుకోవాలి. అలా కాకుండా పొరుగు రాష్ట్రాలకు ఈర్ష్యగా మారిన ఈ ఒప్పందంపై విషం చిమ్మడం ఏమిటి? దీన్నిబట్టి వారి మెదళ్లు ఎంత విషతుల్యం అయ్యాయో అర్థం చేసుకోవచ్చు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోందని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ ఈ నెల 11న ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న జగన్‌రెడ్డికి ఇలాంటి పెద్ద విషయాలు తెలియకపోవచ్చు అంటే అర్థం చేసుకోవచ్చు. ఆయన మద్దతుదారుల్లో అంతో ఇంతో చదువుకున్న వాళ్లు ఉన్నారు. వారికి కూడా తెలియకపోతే ఎలా? రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే చంద్రబాబుకు గానీ, ఐటీ మంత్రి లోకేశ్‌కు గానీ వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉండదు. పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ మహానగరమే ఇందుకు నిదర్శనం. ఆహా అని మెచ్చుకోవాల్సిన సందరాలేలో కూడా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. గూగుల్‌తో ఒప్పందానికి సంబంధించిన వార్తను జగన్ మీడియా అస్సలు పట్టించుకోలేదు. అంటే సదరు రోత మీడియాకు రాష్ట్ర ప్రయోజనాలు అంత ముఖ్యం కాదు.. జగన్‌రెడ్డి ప్రయోజనాల కోసమే ఆ మీడియా పనిచేస్తోందన్న మాట! ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ ఏఐ హబ్ గేమ్ చేంజర్ అనే చెప్పవచ్చు. అల్ప బుద్ధులు ఉన్న వారికి ఇది అర్థం కాదు. చేపలు, రొయ్యల దుకాణాలు ఏర్పాటు చేయించడమే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకొన్న వారికి ఇలాంటి పెద్ద విషయాలు అర్థం కావు. చేపలు, రొయ్యలను తాజాగా కొని తెచ్చుకొని తినవచ్చునని పులివెందుల ప్రజలు ఊహించారా? అని సెలవిచ్చిన జగన్‌రెడ్డి నుంచి ఇంతకంటే ఎక్కువ ఆశించలేము! ప్రభుత్వం సరఫరా చేసే విషతుల్యమైన మద్యం తాగుతూ చేపలూ రొయ్యలూ వండుకొని నంజుకుతింటూ కునారిల్లుతూ ఉండాలన్నది జగన్ అండ్ కో కోరిక. థింక్ బిగ్.. డ్రీమ్ బిగ్ అని దివంగత అబ్దుల్ కలాం చెప్పేవారు. జగన్ అండ్ కో నుంచి అంత ఆశించలేము. వినూత్న ఆవిష్కరణలు, భారీ పెట్టుబడుల గురించి ఆలోచించకపోయినా ఫర్వాలేదు%--% రాష్ట్రాభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలపై మారీచ, సుబాహుల వలె నిప్పులు పోయడం ఏమిటి? సంక్షేమం పేరిట ప్రభుత్వం విసిరే మెతుకులు తింటూ జనం ఎదుగూ బొదుగూ లేని జీవితం గడపాలన్నదే జగన్ అండ్ కో అభిలాష. అధికారంలో ఉన్నప్పుడు ఆ దిశగానే అడుగులు వేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితిలో మార్పు మొదలైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర?యం తర్వాత మరెందరో ఏపీకి రావొచ్చు. ఇదే ఒరవడి కొనసాగితే ప్రజల్లో కూటమికి ఆదరణ పెరుగుతుంది. అదే జరిగితే తమకు రాజకీయంగా నష్టమని భావిస్తున్న జగన్ అండ్ కో కుత్సితపు ఆలోచనలకు తెర తీశారు. కుట్రల అమలు మొదలుపెట్టారు. ఏదో ఒకటి చేసి పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉండకుండా చేయాలన్న ప్రయత్నాలు మొదలయ్యాయి. త్వమేవాహం అంటే త్వమేవాహం అనుకొనేలా కాకుండా జగన్‌రెడ్డికి భిన్నంగా చంద్రబాబు పనిచేయడం ఏమిటి? ఆయన ప్రయత్నాలు ఫలించడం ఏమిటి? కేంద్రం నుంచి సహకారం అందడం ఏమిటి? అని రగిలిపోతున్నారు. **ఆ చావులు మరిచారా?** 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్టుగా అధికారంలో ఉన్నంత కాలం విషతుల్యమైన మద్యాన్ని ప్రజలకు విక్రయించి మద్యం కొనుగోళ్లలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్ అండ్ కో, ఇప్పుడు కల్తీ మద్యాన్ని తెర మీదకు తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జరుగుతూనే ఉంటాయి. కల్తీ సారా, కల్తీ మద్యం తాగి మన తెలుగునాటే కాదు, ఇతర రాష్ట్రాలలోనూ ఎంతో మంది మరణించిన సంఘటనలను చూశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, రాష్ట్రం విడిపోయాక గానీ ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒక్క జగన్మోహన్‌రెడ్డి మినహా మరే ముఖ్యమంత్రి కూడా మద్యం ద్వారా సొమ్ములు దండుకొనే ఆలోచన కూడా చేయలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా మద్యం ద్వారా వెనుకేసుకోవాలని భావించలేదు. కాసులకు కక్కుర్తిపడి విషతుల్యమైన మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఘనత మాత్రం జగన్‌రెడ్డికే దక్కుతుంది. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్ అండ్ కో పాలనలో కల్తీ మద్యం సరఫరా కాలేదా? అంటే జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం అప్పుడే మరచిపోతే ఎలా? గతంలో ఏమి జరిగినా చర్యలు ఉండేవి కావు. ఇప్పుడు ములకలచెరువులో ఈ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష'పాల్జేయడానికే వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారుచేశానని ప్రధాన నిందితుడు జనార్ధనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు త్వరలోనే బయటికొస్తాయి. పాపం పండే ప్రమాదం ఉందని తెలియడంతో జగన్‌రెడ్డి రోత మీడియా యథావిధిగా అభూత కల్పనలతో కథనాలను వండి వారుస్తోంది. ఈ క్రమంలో ప్రజలకు నిజాలు చెప్పాలని ప్రయత్నిస్తున్న 'ఆంధ్రజ్యోతి' పత్రికపై మాజీ మంత్రి పేర్ని నాని విషం కక్కుతున్నారు. 'ఆంధ్రజ్యోతి' కథనాలు జుగుప్స కలిగిస్తున్నాయని ఆయన నోరు పారేసుకున్నారు. నిజానికి ఒకప్పుడు సౌమ్యుడిగా పేరున్న నాని వైసీపీలో చేరిన తర్వాత వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరంగా ఉంది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. అప్పుడు ఆయన ప్రవర్తన సంస్కారవంతంగా ఉండేది. జగన్‌రెడ్డితో చేతులు కలిపిన తర్వాత ఆయన ప్రవర్తన మారింది. మంచివాడు అనిపించుకున్న పేర్ని నాని వంటి వారు కూడా వివేకం మరచి విజ్ఞత లేకుండా మాట్లాడటం చూస్తుంటే వారు ఏదైనా వైరస్ బారినపడ్డారా అన్న అనుమానం కలుగుతుంది. లేని పక్షంలో మంచివాళ్లు కూడా జగన్ పక్షం చేరగానే హద్దూ అదుపూ లేకుండా ఎలా వ్యవహరించగలరు? కల్తీ మద్యం తయారీ అనేది అసాధారణ సంఘటన ఏమీ కాదు. అయితే జగన్ అండ్ కో దీనికి ఎందుకంత ప్రాధాన్యం ఇస్తున్నారంటే, కారణం లేకపోలేదు. మద్యం ద్వారా నేను ఒక్కడినే సొమ్ములు వెనుకేసుకోలేదు.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే పని చేస్తున్నారని ప్రజలను నమ్మించడానికే ఈ తాపత్రయం. అదే సమయంలో మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. జగన్‌రెడ్డి ఒక పార్టీకి అధిపతి కనుక ఇలాంటి ట్రిక్కులు చేయడంలో ఆశ్చర్యం ఉండకపోవచ్చు. చంద్రబాబుపై రాజకీయంగా బురద చల్లడాన్ని కూడా అర్థం చేసుకోవచ్చు. కానీ, రాష్ట్రంపై కూడా విషం చిమ్మాలనుకోవడం ఏమిటి? అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నించడం ఏమిటి? ఈ క్రమంలో జగన్ అండ్ కో గత కొంత కాలంగా చేస్తున్న ప్రచారం, అమలు చేస్తున్న కుట్రలను పరిశీలిస్తే వారికి ఇలాంటి విషపూరిత ఆలోచనలు ఎలా వస్తాయో అని ఆశ్చర్యం వేస్తుంది. **కులాల కుంపట్లలో చలి కాచుకుంటూ..** ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంలో తప్పు లేదు. ప్రజల తరపున ప్రతిపక్షంగా పోరాటం చేయడం కూడా వారి హక్కు. అంతేగానీ జరగనిది జరిగినట్టుగా, ఏమీలేని చోట విద్వేషాలు రగిలించే ప్రయత్నాలు చేయడం, కులాల కుంపట్లు రగిలించడం ఏమిటి? దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కూటమి ప్రభుత్వం మరో పదిహేనేళ్లు అధికారంలో ఉండాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారు. తెలుగుదేశం%--%జనసేన మధ్య విభేదాలు రాకపోతాయా? చంద్రబాబు%--%పవన్ కల్యాణ్ కొట్టుకొని విడిపోకపోతారా? అని జగన్ అండ్ కో ఇప్పటి వరకూ ఆశగా చూశారు. తాజాగా పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రకటనలతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది. దీంతో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. గత కొంత కాలంగా క్షేత్రస్థాయిలో తెలుగుదేశం%--% జనసేన మధ్య తగవులు పెట్టడానికి చెయ్యని ప్రయత్నం లేదు. అయితే వారికి నిరాశే మిగిలింది. ఈ సందరరేగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందించాల్సిందే. కాపుల ముసుగులో జగన్‌రెడ్డి మద్దతుదారులు ఎంతగా రెచ్చగొడుతున్నా ఆయన సంయమనమే పాటిస్తున్నారు. జనసైనికులకు కూడా దిశా నిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రం బాగుపడాలంటే కనీసం పదిహేనేళ్ల పాటు కూటమి అధికారంలో కొనసాగాలని సూచిస్తున్నారు. అయితే అవతల ఉన్నది జగన్ అండ్ కో! హుందాతనంతో కూడిన రాజకీయాలను ఆ గుంపు నుంచి ఆశించలేము. ఈ నేపథ్యంలోనే నెల్లూరు జిల్లా కందుకూరులో ఒక సంఘటన జరిగింది. ఇద్దరు వ్యక్తుల మధ్య చోటుచేసుకున్న వైషమ్యాల వల్ల ఒకరి హత్య జరిగింది. హత్యకు గురైన వ్యక్తి కాపు సామాజిక వర్గానికి చెందినవాడు. హత్య చేసిన వ్యక్తి కమ్మ సామాజిక వర్గానికి చెందినవాడు. ఇంకేముందీ.. వైసీపీకి చెందిన రాబందులు వాలిపోయాయి. కమ్మ%--%కాపు అంశాన్ని తెర మీదకు తెచ్చి వైషమ్యాల సృష్టికి చేయని ప్రయత్నం లేదు. నిజానికి హతుడు%--%హంతకుడు కొంత కాలం క్రితం వరకు సన్నిహితంగానే ఉండేవారు. కారణాలు ఏమైనా వారి మధ్య వైరం ఏర్పడింది. దీంతో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మదంతో విచక్షణ మరచి కారుతో తొక్కించి చంపాడు. జరిగినది హత్య అని తెలియగానే పోలీసులు ఈ దురాగతానికి పాల్పడిన వ్యక్తితో పాటు అతడి తండ్రిని కూడా హత్యా నేరం కింద అరెస్టు చేశారు. ఇక్కడ కులాల గొడవ తలెత్తకూడదు. అయితే అలా వదిలేస్తే వారు జగన్ అండ్ కో ఎందుకవుతారు? వైసీపీకి మద్దతుగా ఉంటున్న కాపు సామాజికవర్గానికి చెందిన కొద్ది మంది అక్కడ వాలిపోయారు. కాపులను రెచ్చగొట్టే విధంగా వీడియోలు వదిలారు. ఫేక్ ఐడీలతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వీరంగం వేస్తున్నారు. అధికారంలో ఉన్నది కమ్మ సామాజిక వర్గమని, అందుకే కాపులకు రక్షణ లేకుండా పోయిందని, సొంత సామాజిక వర్గాన్ని రక్షించుకోవడంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విఫలమయ్యారని, కమ్మ వాళ్ల చేతిలో కాపులు మరోసారి మోసపోయారంటూ కాపులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

## హ్యామ్ రోడ్లను సరే.. మా బకాయిలు కూడా విడుదల చేయండి

## సీఎం రేవంత్‌కు బీఏఐ జాతీయ ఉపాధ్యక్షులు డీవీఎన్ రెడ్డి లేఖ



రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడ్(హ్యామ్)లో అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ నిర?యాన్ని స్వాగతించడంతో పాటు హర్షిస్తున్నామని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ఉపాధ్యక్షుడు డీవీఎన్ రెడ్డి శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. అయితే హ్యామ్ పనుల కోసం టెండర్లను ఆహ్వానించడానికి ముందుగానే పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న కాంట్రాక్టర్ల బిల్లులను చెల్లించాలని కోరారు. గత రెండేళ్లుగా రోడ్ల మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లు, అత్యవసర పనులు చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించి రూ.10 వేల నుంచి రూ.కోటి వరకు ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల్లో దాదాపు రూ.800 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రూ. కోటిలోపు ఉన్న బిల్లులను ప్రభుత్వం వీలైనంత త్వరితగతిన విడుదల చేస్తుందని 2024 జనవరిలో హైటెక్స్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా బిల్డర్స్ అసోసియేషన్ సమావేశంలో సీఎం రేవంత్ చెప్పిన విషయాన్ని లేఖలో గుర్తుచేశారు. తమ బకాయిలను విడుదల చేయాలని కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రికార్డు స్థాయిలో నామినేషన్లు



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందరరేగా రికార్డు స్థాయిలో నామినేషన్లు దాఖలు అయ్యాయి. శనివారం 31 మంది అభ్యర్థులు 48 సెట్ల నామినేషన్‌లు వేశారు. దీంతో అభ్యర్థుల జాబితా 96కు చేరింది. కాగా సమయం ముగుస్తున్న సమయంలో సుమారు 20 మంది నామినేషన్‌లు వేసేందుకు రాగా రిటర్నింగ్ అధికారులు వారికి టోకెన్లు ఇచ్చి ఈ నెల 21న రావాల్సిందిగా సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. ఎమ్మెల్యేలు సబితారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానందతో కలిసి మూడో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరపున ఆయన భార్య మొదటి సెట్ నామినేషన్ వేశారు. గ్రూప్-1 నిరుద్యోగ జేఏసీ నుంచి అస్మాబేగం నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఆర్‌ఆర్‌ఆర్ భూ నిర్వాసిత బాధితుల్లో ముగ్గురు రైతులు నామినేషన్ వేయగా, మాల సంఘాల జేఏసీ నుంచి 30 మంది నామినేషన్‌లు వేసేందుకు వచ్చారు. అయితే వీరిలో కొన్ని నామినేషన్‌లు స్వీకరించిన అధికారులు మిగతా వారికి టోకెన్లు ఇచ్చారు. ఈ సందరరేగా జేఏసీ అధ్యక్షుడు చెరుకు రాంచందర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో మాలలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, సీఎం రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పేందుకే ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నట్టు చెప్పారు.

**టీయూజేఏసీ నుంచి 20 మంది పోటీ!** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ(టీయూజేఏసీ) అభ్యర్థుల మొదటి జాబితాను శనివారం చిక్కడపల్లిలోని జేఏసీ రాష్ట్ర కార్యాలయంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి విడుదల చేశారు. మొత్తం 20 అభ్యర్థులు జాబితాలో ఉన్నారు. రెండో జాబితా త్వరలోనే విడుదల చేస్తామని రాంరెడ్డి, జేఏసీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్ చెప్పారు. ఉద్యమకారులను విస్మరించిన అన్ని పార్టీలకు ఈ ఎన్నికలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు.

**నవీన్ యాదవ్‌పై దుష్ప్రచారం.. పోలీసులకు కాంగ్రెస్ ఫిర్యాదు** కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ముస్లింల గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఒక ప్రముఖ తెలుగు దినపత్రిక (ఆంధ్రజ్యోతి కాదు) న్యూస్ ఏజెన్సీ పేరుతో ప్రచురితమైనట్లు పేపర్ కటింగ్‌ను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఫేక్ న్యూస్‌తో నవీన్ యాదవ్‌పై ప్రత్యర్థులు దుష్ప్రచారం చేస్తున్నారని ఎర్రగడ్డకు చెందిన కాంగ్రెస్ నేత సయ్యద్ నయీముద్దీన్ బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బీసీ బంద్ సక్సెస్

**- స్తంభించిన రాజన్న సిరిసిల్ల జిల్లా..**

**- జిల్లావ్యాప్తంగా ర్యాలీలు ధర్నాలు**

**- ముందస్తుగానే ప్రైవేట్ విద్యాసంస్థల సెలవు**

**- సర్కారు పాఠశాలలు, కళాశాలలో తరగతుల బహిష్కరణ**

**- బీసీ సంఘాల ఆందోళనకు సర్వత్రా మద్దతు**

**- ఆందోళనలో కాంగ్రెస్, బీఆర్ఎస్, వామపక్ష పార్టీలు**

**- ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్**

**- జిల్లాలో పోలీసుల భారీ బందోబస్తు**

బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన తెలంగాణ బంద్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో విజయవంతంగా ముగిసింది. బీసీ సంఘాల బందుకు మద్దతుగా రాజకీయ, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలన్నీ మద్దతు పలికాయి. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వివిధ పార్టీలు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించాయి. ముందస్తుగానే ప్రైవేట్ పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తరగతులు బహిష్కరించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోల నుంచి బస్సులు కదలలేదు. దీంతో సిరిసిల్ల, వేములవాడ బస్ స్టేషన్లు వెలవెలబోయాయి. జిల్లాలోని సిరిసిల్ల. వేములవాడ పట్టణాలతో పాటు ముస్తాబాద్, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండల కేంద్రాల్లో వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు మూసివేశారు. సిరిసిల్ల, వేములవాడలో సినిమాహాళ్లతో పాటు దుకాణాలు మూసివేయడంతో రద్దీ ప్రాంతాలు వెలవెలబోయాయి. **ర్యాలీలు.. ధర్నాలు** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బందులో భాగంగా బీసీ సంఘాలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఎం, సీపీఐ నాయకులు ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. సిరిసిల్లలో కాంగ్రెస్, బీసీ సంఘాలు ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహించి మద్దతు ప్రకటించారు. సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోల ఎదుట కాంగ్రెస్, సీపీఎం ఇతర పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. వేములవాడ డిపో ఎదుట ధర్నాలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. సిరిసిల్లలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హనుమాండ్లుతో పాటు పలువురు బీసీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు ఆకునూరు బాలరాజు, గడ్డం నర్సయ్య, సంగీతం శ్రీనివాస్, యేల్లె లక్ష్మీనారాయణ, కత్తెర దేవదాస్, గోనె ఎల్లప్ప, గోలి వెంకటరమణ, బొప్ప దేవయ్య ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ బైక్ ర్యాలీలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, బీసీ సెల్ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, వెంగళ శ్రీనివాస్, మ్యాన రవిలు పాల్గొన్నారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఎదుట సీపీఎం ధర్నాలో జిల్లా కార్యదర్శి మూషం రమేష్, రమణ, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com